# తెలంగాణ కెరటం

**TELANGANA KERATAM**

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 268 | ఆగస్టు 03, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


# ఉపాధ్యాయుల చేతుల్లోనే తెలంగాణ భవిష్యత్

- బడ్జెట్ లో విద్యారంగానికి 7.3 శాతం నిధులు కేటాయించాం
- కొత్తగా పదోన్నతులు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో





**హైదరాబాద్ :**

తెలంగాణ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకోసమే రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి 7.3 శాతం నిధులు కెటాయించామని ఆయన తెలిపారు. హైదరాబాదులోని ఎల్? బీ స్టేడియంలో కొత్తగా పదోన్నతులు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి పొన్నమ్ ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు,
ప్రొఫెసర్ కోదండరామ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారులు, అధికారులు హాజరయ్యారు. కొత్తగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."తెలంగాణ భవిష్యత్ ఎక్కడుంది అని ఈ క్షణం నన్ను అడిగితే...వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతా..30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులు వారి భవిష్యత్ ను మీ చేతుల్లో పెట్టారు.

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర కాదనలేనిది.రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నాం..కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్యలాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందనుకున్నాం.కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశాం..గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశాం ఈ బడ్జెట్ లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం.

కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం.ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు..10వేల ప్రయివేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు..ప్రయివేట్ పాఠశాలలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు..తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది... ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు.ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తారీఖునే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం..మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం.తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు.. మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం..ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా...అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమావేశం.టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి.. విద్యార్థులకు విద్యనందించాలి..గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకుపైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి.ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలి.ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించాం..అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం..ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం.తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలి.క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది.గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది..అందుకే ముచ్చెర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం.స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం.మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్ కు బాటలు వేస్తుంది..పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలి.." అని రేవంత్ పిలుపునిచ్చారు.

# వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నూతన క్రీడా పాలసీని తీసుకొస్తాం

- అన్ని పక్షాలు ఒప్పుకుంటే తెలుగు యునివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడతాం



వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నూతన క్రీడా పాలసీని ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని పార్టీలు ఒప్పుకుంటే తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని ఆయన చెప్పారు. శుక్రవారం శాసన సభలో సీఎం మాట్లాడుతూ..."గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని బడ్జెట్ లో రూ.321 కోట్లు కేటాయించింది. చదువులోనే కాదు... క్రీడల్లోరాణిస్తే కూడా ఉన్నత ఉద్యోగం వస్తుంది.. కుటుంబ గౌరవం పెరుగుతుంది.ఇది నిరూపించెందుకే నిఖత్ జరీన్, సిరాజ్ కు గ్రూప్1 ఉద్యోగాలు ఇచ్చాం..తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకువస్తాం. వివిధ రాష్ట్రాల పాలసీలు అధ్యయనం చేసి బెస్ట్ పాలసీని తీసుకొస్తాం.హర్యానాలో అత్యధికంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు.వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో స్పోర్ట్స్ పాలసీని సభలో ప్రవేశపెడతాం..మండల కేంద్రాల్లో భూములు అందుబాటులో ఉంటే స్టేడియం నిర్మించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు..బ్యాగరి కంచెలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయి.వారు కూడా సానుకూలంగా స్పందించారు.. రాబోయే కొద్దిరోజుల్లోనే ఇందుకు భూమిని కేటాయిస్తాం..స్పోర్ట్స్ విషయంలో నిధుల కేటాయింపుతోపాటు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళతాం.

స్పోర్ట్స్ పాలసీ కోసం ఎవరు ఏ సలహాలు ఇచ్చినా స్వీకరిస్తాం.

హైదరాబాద్ లో గతంలో నిర్మించిన స్టేడియాలు ప్రయివేట్, రాజకీయ కార్యక్రమాలకే పరిమితమయ్యాయి.వీటన్నింటినీ అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచాల్సిన అవసరం ఉంది..ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకోవాలనుకుంటుంది.. అందుకు మీ అందరి మద్దతు కోరుతున్నా..అన్ని రాజకీయ పక్షాలు ఒప్పుకుంటే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు పెట్టడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.." అని రేవంత్ తెలిపారు.

# నీట్-యుజి 2024పై సుప్రీంకోర్టు తీర్పు

- పవిత్రత తాలూకు వ్యవస్థాగత ఉల్లంఘన జరగలేదు
- ఎన్ టిఏ తప్పనిసరిగా అవకతవకలకు దూరంగా ఉండాలి



న్యూఢిల్లీ ఆగష్టు 2 : పరీక్షా విధానంలోని లోపాలను నిపుణుల కమిటీ తప్పక సరిదిద్దాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నీట్–యుజి 2024 పరీక్షకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లేదా ఎన్ టిఏ చేసిన అవకతవకలను తప్పక నివారించాలని శుక్రవారం సుప్రీంకోర్టు పేర్కొంది. జాతీయ పరీక్షలో ఇటువంటి "ఫ్లిప్–ఫ్లాప్‌లు" విద్యార్థుల ప్రయోజనాలకు ఉపయోగపడవని పేర్కొంది. పేపర్ ఆరోపణలు మరియు పరీక్షలో ఇతర అవకతవకలపై తీవ్ర వివాదం ఉన్నప్పటికీ, 2024 నీట్–యుజి మెడికల్ ప్రవేశ పరీక్షను రద్దు చేయకపోవడానికి కారణాలతో కూడిన తీర్పును సుప్రీం కోర్టు ప్రకటిస్తోంది.
లభారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం, పరీక్షా విధానంలోని లోపాలను నిపుణుల కమిటీ తప్పక సరిదిద్దాలని పేర్కొంది.

# స్మార్ట్‌ఫోన్ల ద్వారా 80 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారు

## – భారత్‌లో విస్తరిస్తున్న డిజిటల్ విప్లవాన్ని ప్రశంసించిన ఐక్యరాజ్యసమితి




న్యూ ఢిల్లీ ఆగష్టు 2: భారత్‌లో విస్తరిస్తున్న డిజిటల్ విప్లవాన్ని ఐక్యరాజ్యసమితి ప్రశంసించింది. దీని ద్వారా గత ఐదారేళ్లలో భారత ప్రభుత్వం 80 కోట్ల మంది ప్రజలను కేవలం స్మార్ట్‌ఫోన్ల వాడకం ద్వారా పేదరికం నుంచి బయటపడేసిందని ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత్‌లోని గ్రామీణ ప్రాంతాలకు బ్యాకింగ్ సేవలను విస్తరించడంపై హర్షం వ్యక్తం చేశారు.'డిజిటలైజేషన్ అనేది ఓ దేశం వేగవంతంగా అభివృద్ధి చెందేందుకు కారణం అవుతుంది. ఉదాహరణకు భారత్‌నే తీసుకోండి.. గత ఐదారేళ్లలోనే స్మార్ట్‌ఫోన్‌ల వాడకం ద్వారా 800 మిలియన్ల (80 కోట్ల మంది) మంది భారతీయులను పేదరికం నుంచి బయటపడేయగలిగింది. గతంలో భారత్‌లోని గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థలు అందుబాటులో ఉండేవి కావు. కానీ ఇప్పుడు గ్రామీణ రైతులు పేమెంట్స్ అందుకోవడం, బిల్లులు చెల్లించడం వంటివి స్మార్ట్‌ఫోన్ ద్వారానే చిటికెలో చేసేస్తున్నారు. బ్యాంకింగ్ సేవలను సులభతరం చేసి, దేశ ప్రజలు ప్రయోజనం పొందడానికి భారత్‌లో ఇంటర్‌నెట్ వ్యాప్తి ఎంతగానో తోడ్పడుతోంది. మిగిలిన దేశాలు కూడా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఇటువంటి చర్యలు తీసుకోవాలి' అని ఆయన పేర్కొన్నారు.

# 15 వేల ఉద్యోగులను తొలగించిన ఇంటెల్

- ముందున్నాయి గడ్డు రోజులన్న సిఈవో

న్యూ డిల్లీ ఆగష్టు 2: ఇంటెల్ సీఈఓ పాట్ గెల్సింగర్ డబ్బును ఆదా చేయడం , ఖర్చులను తగ్గించుకోవడం కోసం కంపెనీ ఉద్యోగాలను తొలగిస్తున్నట్లు ఉద్యోగులకు తెలియజేశారు. 2025 నాటికి కంపెనీ $ 10 బిలియన్ల పొదుపును అందించాలని యోచిస్తోందని, దీని కారణంగా మొత్తం శ్రామికశక్తిలో 15% తగ్గుతోందని ఉద్యోగులందరికీ మెమోలో పాట్ గెల్సింగర్ వెల్లడించారు. ఇంటెల్ అర్హతగల ఉద్యోగుల కోసం మెరుగైన పదవీ విరమణ ఆఫర్‌ను ప్రకటించింది మరియు వచ్చే వారం స్వచ్ఛంద నిష్క్రమణల కోసం అప్లికేషన్ ప్రోగ్రామ్‌ను అందజేస్తుంది.అతను ఇలా తెలిపాడు, "నేను పంచుకోవడానికి ఇది బాధాకరమైన వార్త. మీరు చదవడం మరింత కష్టమవుతుందని నాకు తెలుసు. ఇంటెల్‌కి ఇది చాలా కష్టతరమైన రోజు, ఎందుకంటే మేము మా కంపెనీ చరిత్రలో అత్యంత పర్యవసానంగా కొన్ని మార్పులు చేస్తున్నాము."

# తెలంగాణలో జిఎస్‌డిపి 16 శాతం పెరిగింది: కాగ్

హైదరాబాద్ ఆగష్టు 2 : రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడించింది. 2023 మార్చితో ముగిసిన ఏడాదికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదిక ఇచ్చింది. తెలంగాణ జిఎస్‌డిపి 2021–22తో పోలిస్తే 2022–23లో 16 శాతం పెరిగిందని, రెవెన్యూ రాబడులు గణనీయంగా 25 శాతం మేర పెరిగాయని, సొంత పన్నుల రాబడి గణనీయంగా 17 శాతం పెరిగిందని, సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని, 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగిందని, రూ.2749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారని కాగ్ నివేదికలో పేర్కొంది.2022–23లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్స్‌లు 150 శాతం పెరిగాయని, సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసిందని, 2022–23లో బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా వేసిందని, ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించిందన్నారు. రాష్ట్రాభివృద్ధి రుణాల వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారని, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారని, ఎపి నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదని, ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌ఫామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదని, దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదని కాగ్ తెలిపింది.

## క్రిమిసంహారక మందు తాగి ఓ యువతి ఆత్మహత్య



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 02 : వివాహం చేసుకోవడం ఇష్టం లేదనే కారణంతో ఓ యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మండలంలోని ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలి తండ్రి పుప్పాల వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. తన కుమార్తె పుప్పాల మహేశ్వరి (25) ఇటీవల వివాహం కుదిరింది. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నత చదువులు చదువుతూ వివాహం చేసుకోవడం ఇష్టం లేదనే కారణంతోనే శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి వద్ద పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దామోదర్ తెలిపారు.

## బ్యాగు బస్సుకు తట్టుకొని టైర్ల కిందపడి విద్యార్థి మృతి




తెలంగాణ కెరటం జనగామ ప్రతినిధి ఆగస్టు 02: ప్రమాదవశాత్తు స్కూల్ విద్యార్థి బస్సు కింద పడి మృతి చెందిన విషాద సంఘటన జనగామ జిల్లా అడవికేశవాపూర్ లో చోటుచేసుకుంది.. బస్సు దిగుతుండగా బ్యాగ్ తట్టుకొని వెనక టైర్ల కిందపడి మృతిచెందిన విషాద ఘటన అందరిని కలచి వేస్తోంది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి చెందాడని తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే. అడవికేశవపూర్ గ్రామానికి చెందిన బాలుడు బానోతు వరుణ్ తేజ్ (7) జనగామ జిల్లా కేంద్రంలోని గౌతమి మోడల్ స్కూల్ లో 1వ తరగతి చదువుతున్నాడు. రోజులాగే ఉదయం స్కూలుకు వెళ్లి సాయంత్రం స్కూలు బస్సులో ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో బస్సు దిగుతుండగా స్కూల్ బ్యాగ్ బస్సుకు తట్టుకొని వెనక టైర్ కింద పడిపోయాడు. అది గమనించని డ్రైవరు బస్సుని ముందుకు పోనివ్వడంతో బాలుడు వెనకటైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న బాలుడి తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని.. బస్సు అద్దాలు ధ్వంసం చేశారు స్థానికులు, మృతుడి బంధువులు. రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పిడి ఎస్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 02: అక్రమంగా రవాణా చేస్తున్న పిడి ఎస్ బియ్యాన్ని సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం స్వాదీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం ఏపీ 25వి 3178నెంబర్ గల ఆటోలో ఎలాంటి అనుమతి లేకుండా పిడి ఎస్ బియ్యం రవాణా అవుతున్న విషయాన్ని తెలుసుకున్న టాస్క్ అధికారులు చేర్యాల పోలిసుల సహకారంతో వాటిని స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం తనఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్నా తమకు తెలియజేయాలని బియ్యం, గుట్కా లాంటి అనుమతి లేని రవాణా విషయంలో సహకరించాలని వారు తెలిపారు. సమాచారం కోసం 8712667445, 8712667446, 8712667447 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పిట్లం నూతన ఎస్సైగా రాజు పదవి బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 2 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు నూతన ఎస్ఐగా రాజు శుక్రవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. సదాశివ్ నగర్ మండలం నుండి బదిలీపై పిట్లం పోలీస్ స్టేషన్ కు ఎస్ ఐ గా.రాజు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతలు కాపాడుతానని ఆయన అన్నారు.

అనంతరం ఆయనను శాలుతో పిట్లం పోలీస్ స్టేషన్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింబాద్రి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణకై డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహణ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02: డ్రై డ్రై ఫ్రైడే ప్రోగ్రాంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 47 వ వార్డులో స్థానిక వార్డ్ కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం లో భాగంగా వార్డులో చాలా రోజులుగా నీటి నిల్వ ఉన్న వాటర్ సంపు, కుండీలలో, తొట్టిలలో, టైర్ లలో గల మురికి నీరు నిల్వను గమనించి వాటిని తీసి వేయడం జరిగింది మరియు మురికి నీరు నిల్వ ఉన్న సంపులో, మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. మరియు వార్డులో దోమల మందు స్ప్రే చేయడం జరిగింది. ఇట్టి మురికినీటి నిల్వ వల్ల దోమలు గుడ్లు పెట్టి దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలకు కారణం అవుతున్నాయి కావున వాటి నివారణకై వార్డులో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. కావున వార్డు ప్రజలు మీ యొక్క ఇంటి పరిసరాల్లో పూల తొట్టిలో గాని, కుండీలలో గాని, ఖరాబైన టైర్లలో గాని, నీటి నిల్వ చాలా రోజుల నుండి ఉంటే వాటిని వెంటనే తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ దీపక్, అంగన్వాడి టీచర్ మంజుల, ఆశ వర్కర్ జస్మిత మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పటి కలెక్టర్ జితిష్వి పాటిల్ చర్యలు తీసుకోలేరు..?

- ప్రస్తుత కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చర్యలు తీసుకుంటారా వేచి చూడాల్సిందే...?
- గతంలో ఉన్న అధికారికి, ప్రస్తుతం ఉన్న అధికారికి తేడా చూడండి..?
- ఉన్నత అధికారులా?, రాజకీయనాయకులా? అండలేకనే సుభాష్ సస్పెండ్ అయ్యారా ..?
- గతంలో దేవునిపల్లి పి. హెచ్.సి.లోమెడికల్ ఆఫీసర్ జోహా ముజీబ్ కథ కంచికేనా..?
- ఆధారాలతో పట్టుకున్న అటక మీద పెట్టిన, అప్పటి డిప్యూటీ, ప్రస్తుత,డీ.ఎం. హెచ్. ఓ. చంద్రశేఖర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా క్రైమ్ బ్యూరో కామారెడ్డి జిల్లాలో నిన్న నిజాంసాగర్ పి. హెచ్.సి.లో పనిచేస్తున్నటువంటి జూనియ అసిస్టెంట్ సుభాష్ ని సస్పెండ్ చేయడం. వెనుక మతలబ్ ఏంటి అని కామారెడ్డి ప్రజలలో జోరుగా చర్చ. సుభాష్ కొన్ని రోజుల నుండి డ్యూటీ కి పోవడం లేదు అని సస్పెండ్ చేశారు. అదే తరహాలో గతంలో దేవునిపల్లి మెడికల్ ఆఫీసర్ గా పనిచేసిన జోహా ముజీబ్ డ్యూటీకి రాకుండా వేరే మెడికల్ ఆఫీసర్ తో ప్రజెంట్ ఏపించుకొని డ్యూటీలో ఉన్నట్టుగా చూపించుకోవడం జరిగింది . గతంలో కామారెడ్డి లో విలీనమైన దేవునిపల్లి గ్రామపంచాయతీ పి. హెచ్. సి. లో పని చేసినటువంటి. మెడికల్ ఆఫీసర్ జోహా ముజీబ్ సరిగా డ్యూటీ కి రావట్లేదు. ఇరు వర్గాల సమాచారంతో కొంతమంది పత్రిక విలేకరులు వెళ్లి ప్రశ్నించగా. వాస్తవం బయటకు వెలికి తీసినా ఇప్పుడు ఉన్నటువంటి డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్ గతంలో డిప్యూటీ డిఎంహెచ్వో గా విధులు నిర్వహిస్తూ ఉన్నాడు. పాత కలెక్టర్ జితేష్ పాటిల్ ఎంక్వయిరీ ఆఫీసర్గా పి హెచ్ సి కి ఆరోజు చంద్రశేఖర్ని పంపడం జరిగింది. వచ్చినటువంటి చంద్రశేఖర్ అక్కడ ఎంక్వయిరీ చేయకుండా. తూతూ మంత్రంగా ఉద్యోగస్తులను ప్రశ్నించి గతంలో ఉన్నటువంటి కలెక్టర్ కు తప్పుడు రిపోర్టు ఇచ్చినాడా?. లేదా చంద్రశేఖర్ అండతోనే మెడికల్ ఆఫీసర్ డ్యూటీ కి రాకపోవడం జరిగిందా..? నిత్యం వస్తున్నట్టు జోహా ముజీబ్ మెడికల్ ఆఫీసర్ తో సమానంగా ఉన్నటువంటి దివ్య మెడికల్ ఆఫీసర్ జోహా ముజీబ్ సంతకాలు పెట్టింది . అని పత్రిక విలేకరులకు విశ్వసానియా సమాచారంతో తెలియడంతో. అక్కడికి పత్రిక విలేఖరి ఒక పేషెంట్ గా అక్కడికి వెళ్లి తెలుసుకోగా. వాస్తవంగా జోహా ముజీబ్ ఉద్యోగానికి రాకుండా ఆమె యొక్క సంతకాలు దివ్య అనే డాక్టర్ చేస్తుంది. అంటూ పూర్తి సమాచారం రికార్డులతో సహా చంద్రశేఖర్ కి చూపిన. దానిపై అప్పుడు ఉన్నటువంటి కలెక్టర్కు తప్పుడు సమాచారం ఇచ్చాడని దానిపై ఎలాంటి విచారణ చేయకూడదని గతంలో ఉన్నటువంటి కలెక్టర్ రాసి ఇచ్చాడు అంటూ అప్పుడు ఉన్నటువంటి డీఎంహెచ్వో లక్ష్మణ్ సింగ్ ఎన్నిసార్లు ప్రశ్నించిన ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడమే కాకుండా తప్పుడు సమాచారం ఇస్తూ పత్రిక విలేకరులను పక్కదారి పట్టించి కింది స్థాయి ఉద్యోగులను కాపాడపోయి తనే బలి పశువు అయినా కూడా ఇప్పుడున్నటువంటి డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ ను వెళ్లి గతంలో జోహా ముజీబ్ కేసు ఎలా విచారణ చేశారు దానిపై మాకు ఇప్పటివరకు కొన్ని ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు దాని యొక్క సి సి ఫుటేజీ మాకు కావాలి అని వెళ్లి అడగగా ఆ విషయం మర్చిపోండి ఏదైనా ఉంటే పై అధికారులకు చెప్పండి నాకంటే పెద్ద ఆఫీసర్లు ఉన్నారు కదా వారితో ఏమైనా అయితే చేయించండి అని చెప్పడం జరిగింది కానీ మేము వెళ్లిన రోజు జోహా ముజీబ్ డ్యూటీ కి రాకున్నా ఆమె యొక్క హాజరులు దివ్య అనే ఆఫీసరు వేయడం జరిగింది.

ఏంటి మేడం డాక్టర్ రాకున్నా మీరు హాజరయ్యేయడం వెనుక మతలబ్ ఏంటి అని అడుగుతే. పత్రిక విలేకరులకే వాళ్ల నాన్న ఎవరో మీకు తెలుసా పెద్ద రాజకీయ నాయకుడు మీరు ఏం చేయలేరు అని కూడా చెప్పడం జరిగింది. మేము అన్ని ఆధారాలను చంద్రశేఖర్ దగ్గర పెట్టి ఇప్పటివరకు రిజిస్టర్ లో సంతకాలు చేసి ఉండి మీరు వచ్చేలోపే సి ఎల్ గా ఎందుకు మార్చారు అడగండి అంటే దానిపై స్పందించకుండా. ఆమె పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా. గతంలో ఉన్నటువంటి డి ఎం అండ్ హెచ్ ఓ లాంగ్ లీవ్ లో వెళ్లాలని సలహాలు ఇవ్వడం డాక్టర్ లీవ్ లో వెళ్లడం చకచకా జరిగిపోవడం జరిగింది. ప్రస్తుతం మళ్లీ డ్యూటీలో జాయిన్ అయినా పాత పద్ధతిలోనే నడుస్తుంది అంటూ ఇరు వర్గాల సమాచారం. ఇప్పటికైనా ప్రస్తుతం ఉన్నటువంటి కలెక్టర్ దీనిపై పునర్విచారణ జరిపి. ఆ యొక్క పి హెచ్ సి లో పనిచేస్తున్నటువంటి జోహా ముజీబ్, దివ్య ఇద్దరు డాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని కామారెడ్డి ప్రజలు కోరుకుంటున్నారు.

## స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అనే పదానికి అర్థం గా నిలిచిన చల్లూరు షకీల్ బాయ్ స్నేహితులు

**– చల్లూరు షకీల్ బాయ్ జ్ఞాపకార్థం సందర్భంలో తన స్నేహితులు అన్నదాన కార్యక్రమం**



హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి వీణవంక మండలం చల్లూరు గ్రామం ఆగస్టు 2 గత 25 రోజుల క్రితం అనారోగ్య కారణాలతో చల్లూరు గ్రామానికి చెందిన అబ్దుల్ షకీల్ మరణించినరు వారి జ్ఞాపకార్థం ఈ రోజు చల్లూరు గ్రామంలో యువత మరియు స్నేహితులు అన్నదానా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇందులో యువకులు నల్లవెల్లి నవీన్ ఓర్సు శ్రీనివాస్ నారాయణదాసు హరీష్ రాము నరేష్ శివ సదానందం కార్తీక్ శ్రీకాంత్ సతీష్ నాయకులు పెద్ది మల్లారెడ్డి గాజుల శంసన్ బోదాసు రాజయ్య మరియు ముస్లిం పెద్దలు షకీల్ కుమారులు నేహాల్ రెహన్ షకీల్ తమ్ముడు అఖీల్ మరియు చల్లూరు గ్రామ ప్రజలు పాల్గున్నారు,,,

## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు వన్ టౌన్ పోలీసుల దాడి

**– దాడిలో 15,580/- రూపాయలు**

**– 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఒక ఇంటిలో కొంతమంది కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేసి 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 15,580/- రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు, సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

1 షెడమ్ శ్రీధర్ రెడ్డి
2 గాదగోని వెంకటేష్
3 కడతల మైసారెడ్డి
4 పల్లె సురేందర్ గౌడ్
5 అల్లాడి విశ్వనాథం
6 తడకమడ్ల గంగా ప్రసాద్
7 కెమ్మసారం మహేష్
8 పుల్లూరి రామాచారి
9 బత్తుల వెంకట్ రెడ్డి
10 కట్కూరి శ్రీనివాస్
11 ముక్కిస రాజిరెడ్డి



అందరి నివాసం సిద్దిపేట పట్టణం శ్రీనగర్ కాలనీ, టెలికం నగర్, భారత్ నగర్, హరిప్రియ నగర్ కు చెందిన వారు

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం




తెలంగాణ కెరటం , ఆగస్టు 02 కౌటాల సమస్త ఆదివాసీ సమాజహితులకు,సామాజిక స్పృహతో అభ్యుదయ భావాలు కలిగిన మండలం లోని వివిధ గ్రామాల పెద్దలకు,ఆరుగాలం కష్ట పడి అన్నం పెట్టే రైతన్నలకు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు,ఆదివాసీ మహిళా సంఘాల(అవ్వల కమిటీ) సోదరీ మణులు మరియు ఉద్యోగులకు, ఆదివాసీ అంగన్వాడీ %ఽ% ఆశ ఆప్తులకు మరియు నిరుద్యోగు లైన యువజనులకు, యువత, సోదర సోదరీ మణులు శ్రేయోభిలాషులందరికి సవినయ నమస్సులతో నా సూచన.. మన మందరం కలిసి జాతిని జాగృతం చేయుటలో మనం మరచి పోతున్న మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మన పెద్దలతో అనుకరించిన కట్టు బాట్లను మరచిపోకుండా మన చైతన్యశీలతను మన నైపుణ్య తను ప్రదర్శించుటకు గాను మన వెనుకబాటు తనానికి కారణం అవుతున్న ప్రభుత్వ తీరును ప్రశ్నించుటకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలను దక్కించుకోవడంలో మనకు మనమే జాగృతం కావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మనం మన ఆదివాసీ ఐక్యతను బలం బలగంతో దశదిశలా చాటి చెప్పాలి. చరిత్ర కలిగిన ఆదివాసీ సమాజం చరిత్రను తెలుసు కోకుండా మనకు మనమే వెనుక పడిపోతూ ఏ చరిత్రలేని వారు మనల్ని తొక్కుకుంటూ ముందుకు వెళ్లి మనకు దాక్కాల్సినవి కూడా దక్క కుండా పోతున్న సందర్భంలో మనం దిగ్విజయంగా జరపతలపెట్టిన 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' 9వ ఆగస్టు" వేడుకను విజయ వంతం చేయుటలో చేయి చేయి కలిపి మన ఐక్యతను చాటి చెప్తూనే, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల్ని కాపాడు కుందాం. మనల్ని మనం రక్షించుకుందాం..అన్నీ విద్యతోనే సాధ్యమని తెలుసు కుందాం మన పండగను సంబరంగా జరుపుకుందాం..ై ఆదివాసీ జై జై మూలవాసి....ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి..?? సదా ఆదివాసి సేవలో.... పెందోర్ రాజు విర్దండిసదా ఆదివాసి సేవలో.... పెందోర్ రాజు విర్దండిఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి..?? సదా ఆదివాసి సేవలో.... పెందోర్ రాజు విర్దండి

## ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంలో విచారణ!



వైసీపీ హయాంలో ఏపీలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ అంశంపై తాజా నివేదికలతో ఏపీ ప్రభుత్వం, కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అఫిడవిట్లు దాఖలు చేశాయి. అనంతరం సుప్రీంకోర్టు విచారణను ఆగస్టు 31కి వాయిదా వేసింది.

ఇప్పటికే 8 జిల్లాల్లో తనిఖీలు జరిపామని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అఫిడవిట్లో పేర్కొంది.

# నంది అవార్డు అందుకున్న వవిల్లా శ్రావంతి



తెలంగాణ కెరటం, ఆగస్టు 02, మందమర్రి ంందమర్రి లో నివాసం ఉంటున్న వావిలాల రాజనర్సు కుమార్తె శ్రీమతి శ్రావంతి వవిళ్ల ప్రతిష్టాత్మక నంది ఉత్తమ అవార్డును గెలుచుకున్నారు. 2024, జూలై 28, ఆదివారం నాడు ఆమెకు జాతీయ స్థాయి గౌతమి నంది, మయూర పురస్కార అవార్డులు కూడా ప్రదానం చేయబడ్డాయి. ఫ్యాషన్ డిజైనర్, ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్‌గా ఆమె చేసిన అసాధారణ ప్రతిభను కృషిని గుర్తిస్తూ ఈ పురస్కారాలు ఆమెకు అందజేయబడ్డాయి. శ్రీమతి శ్రావంతి వావిలాల ఈ రంగాల్లో తన ప్రావీణ్యాన్ని సృజనాత్మకతను ప్రదర్శిస్తూ, తన పేరును ప్రముఖంగా నిలిపారు. ఆమె సృష్టించిన డిజైన్లు, మేకప్ కళలు స్థానికంగా, జాతీయంగా ప్రసిద్ధి పొందాయి. ఈ అవార్డులను గెలుచుకోవడం వలన ఆమె ప్రతిభను కృషిని ప్రపంచం గుర్తించింది. తన విజ్ఞానాన్ని అనుభవాన్ని పంచుకునేందుకు ఆమె గురుకుల్ ఆన్‌లైన్ క్లాసెస్ ద్వారా ఫ్యాషన్ టెక్నాలజీ పాఠాలు బోధిస్తున్నారు.ేన కుటుంబం సమాజానికి గర్వకారణమై, ఆమె ముందుకు మరిన్ని విజయాలను సాధించాలని ఆశిస్తున్నారు. నంది అవార్డులు తెలుగు సినీ పరిశ్రమలో అత్యున్నతమైన అవార్డులు, ఈ అవార్డులను పొందడం ఆమెకు ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టిందని అన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్తున్న మోడీ ప్రభుత్వం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 3 జాతి హక్కులకై జీవితాన్ని త్యాగం చేసి పోరాడిన మరో నెల్సన్ మండేలా మందకృష్ణ మాదిగ నిప్పుల దండోర గుండెల చప్పుడు ఢిల్లీకి వినిపించిన మందకృష్ణ మాదిగఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీలో – బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ "వడ్ల నందు". మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారు అని తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ కు ఈ చరిత్రాత్మకమైన నిర్ణయం చెంపపెట్టు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళుతున్న బిజెపి మోడీ ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంద్యయ్య, యువ నాయకులు రాజు, రమేష్, శ్రీనివాస్, మొల్లప్ప, జనార్ధన్, గోవర్ధన్, అరవింద్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డితో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం హైదరాబాదులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను జువ్వాడి కృష్ణారావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ సమస్యల పరిష్కారం విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకుడు ఎలేటి మహిపాల్ రెడ్డి ఉన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పట్టణంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే భాగంగా రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని కమిషనర్ దేవేందర్ కౌన్సిలర్ దేమే యాదగిరి, ఎం ఎల్ హెచ్ పి వాసవి, బిల్ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, వార్డు అధికారులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**– ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి ఎదురుచూస్తున్న వర్గీకరణను సుప్రీంకోర్టు ఆమోదిస్తూ, రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పునివ్వడం శుభ సూచకమన్నారు. సుప్రీం కోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం ఎన్నో ఏళ్ల నుండి వెనుకబడ్డ ఎస్సీ, ఎస్టీ కులాలతో పాటు ఉప కులాలకు ఈ వర్గీకరణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పార్లమెంటులో ఈ వర్గీకరణను ఆమోదించాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సక్రమంగా జరగాలని అన్నారు. ఈ వర్గీకరణ రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో కూడా అమలు అయ్యే విధంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చూడాలన్నారు. ఒక తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా వర్గీకరణ చట్టాన్ని ఉభయసభలలో పకడ్బందీగా అమలు అయ్యేలా చూడాలన్నారు. రాజకీయ స్వార్థాల కోసం ఎస్సీ, ఎస్టీలను మళ్లీ వెనుకబాటు తనం వైపు నెట్టాలని చూస్తే రానున్న రోజుల్లో ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, సామల వేణుగోపాల్, బోలె గంగాధర్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.


# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి ఎదురుచూస్తున్న వర్గీకరణను సుప్రీంకోర్టు ఆమోదిస్తూ, రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పునివ్వడం శుభ సూచకమన్నారు. సుప్రీం కోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం ఎన్నో ఏళ్ల నుండి వెనుకబడ్డ ఎస్సీ, ఎస్టీ కులాలతో పాటు ఉప కులాలకు ఈ వర్గీకరణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పార్లమెంటులో ఈ వర్గీకరణను ఆమోదించాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సక్రమంగా జరగాలని అన్నారు. ఈ వర్గీకరణ రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో కూడా అమలు అయ్యే విధంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చూడాలన్నారు. ఒక తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా వర్గీకరణ చట్టాన్ని ఉభయసభలలో పకడ్బందీగా అమలు అయ్యేలా చూడాలన్నారు. రాజకీయ స్వార్థాల కోసం ఎస్సీ, ఎస్టీలను మళ్లీ వెనుకబాటు తనం వైపు నెట్టాలని చూస్తే రానున్న రోజుల్లో ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, సామల వేణుగోపాల్, బోలె గంగాధర్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.


# "ఈ పాస్" తోనే ఎరువులను విక్రయించాలి

**– మండల వ్యవసాయాధికారిణి వినీల**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : రైతులకు చెందాల్సిన ఎరువులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానాన్ని అమలు చేస్తోందని, ప్రతి డీలర్ తప్పక ఈ పాస్ విధానంలోనే రైతుల వివరాలను ఎంట్రీ చేసి, ఎరువులను విక్రయించాలని జగిత్యాల మండల వ్యవసాయ విస్తరణ ఆధికారిణి వినీల శుక్రవారం తెలిపారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఇందిరమ్మ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నూతన ఎస్సైగా ఇందిరమ్మ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ వెళ్లి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఇందిరమ్మను సత్కరించి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ అంచలించలిగా ఎదిగి ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇందిరమ్మకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్రీశైలం, ముఖ్య సలహాదారు బీసమల్ల ఆనంద్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు కోశాధికారి కొంకి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుడిని పరామర్శించిన సురభి నవీన్ కుమార్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన బీజేపీ రాయికల్ మండలం అధ్యక్షులు అన్నవేని వేణుకు కొద్ది రోజుల క్రితం స్పైనల్ కార్డ్ ఆపరేషన్ కావడంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ గురువారం సాయంత్రం ఆయనను పరామర్శించారు. అన్నవేని వేణుతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సురభి నవీన్ వెంట బీజేపీ కోరుట్ల మండల అధ్యక్షులు పంచరి విజయ్ కుమార్, జగిత్యాల జిల్లా బీజేపీ కార్యదర్శి పీసరి నర్సయ్య, కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, ఇబ్రహీంపట్నం మండలం కార్యదర్శి సుంచు రణధీర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు గిన్నెల అశోక్, కౌడ రమేష్, వడ్లకొండ శ్రీనివాస్, గోపిడి ప్రశాంత్, గుంటుక నాగరాజు, నీలగిరి సాయి, రాహుల్, ఇళ్ళంతకుంట శ్రీనివాస్ చారి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న మూడేళ్ల బాలుడు

**– దాతల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబం**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కొనాపూర్ గ్రామంలోని ఓ పేద కుటుంబానికి అనుకోని ఆపద వచ్చింది. తోడేటి నరేష్ శిరీష దంపతులకు మూడు సంవత్సరాలు గల కొడుకు మిథున్ గౌడ్ ఉన్నాడు. అయితే బాబుకు ఆల్–బి లుకేమియా రకం బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడని, ఆ వ్యాధికి సంబంధించి చికిత్స చేయాల్సి ఉంటుందని, దానికి దాదాపు 15 నుండి 20 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అసలే రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న తాము ఇంత ఖర్చు ఎలా భరించగలం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకుంటున్నారు. దాతలు సహాయం అందించాల్సిన ఫోన్ పే నెంబర్ 9705690802, అకౌంట్ నంబర్ 62197123968 ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్ : ఎస్.బి.ఐ.ఎన్.ఒ.ఒ.20135 పేరు తోడేటి శిరీష భర్త నరేష్ ఈ నెంబర్ కు దయచేసి ఆర్థిక సహాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**– ఇంటి వద్ద శుభ్రత పాటించాలి.**

**– మురికి కాలువలు ఎప్పటికప్పుడు తీసేయాలి.**

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశాలు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు లో భాగంగా,ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం గాంధారి పల్లి గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహించిన ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు అనంతరం గ్రామ పరిసరాలను పాఠశాలను అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్లే చర్య దోమల వృద్ధి ప్రాంతాలను తొలగించి నియంత్రించడానికి డెంగ్యూ వ్యాప్తిని నిరోధించడానికి సురక్షితమైన పారిశుద్ధ్య పద్ధతులను ప్రోత్సహించడం మరియు కొనసాగించడం. తద్వారా పారిశుధ్యం ప్రాముఖ్యతను తెలియజేస్తూ 'శుక్రవారం డ్రై డే'పై జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహిస్తుందని చెప్పారు. అంతేకాకుండా నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులతో పాటు జిపి,మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రచారంపై అవగాహన కల్పించామన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించిన ఫ్రైడే– డ్రై డే కార్యకలాపంలో ప్రజలు భాగస్వామ్యం వహించారని చెప్పారు.ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని,కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్లు, కాలువలను రోజు శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. జిల్లాలోని ప్రజలు నీరు నిలిచి ఉండే కుండలు లేదా పాత్రలను ఖాళీ చేసి శుభ్రం చేయడానికి భాగస్వామ్య వహించారని వారు నీటి ట్యాంకులు నీరు పేరుకుపోయిన ఇతర పరిసర ప్రాంతాలను కూడా శుభ్రపరుస్తున్నారన్నారు శుక్రవారం డ్రై డే:– వ్యాధులను నియంత్రించడానికి వెక్టర్ వ్యాధులను తొలగించడానికి ఎంతోఉపయోగపడుతుందన్నారు డ్రై–డే యొక్క లక్ష్యం గురించి వివరిస్తూ, ప్రతి శుక్రవారం ఇంటి స్థాయిలో మూడు గంటల పాటు పాత్రలు,పాత్రలు,నీటి ట్యాంకులు ఖాళీ డ్రైనేజీ, కాలువలలో చమురు బాల్స్ వదలడం మరియు నీటి వనరులను శుభ్రపరచడం ద్వారా ప్రజలను ప్రేరేపించడం ద్వారా దోమల పెంపకం మరియు డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించడం. జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు పెంపుకు, అంగన్వాడి సెంటర్ల సమర్థవంతంగా నిర్వహణకు, పగడ్బందీగా చర్యలు

**– గృహ జ్యోతి పథకం సమర్థవంతంగా అమలుకు అధికారులకు పలు సూచనలు.**

**– మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపుకు అంగన్వాడి సెంటర్లు సమర్థవంతంగా నిర్వహణకు పగడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు, గృహ జ్యోతి లబ్ధిదారుల గురించి, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో నిర్వహిస్తున్నారని. నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛతనం పచ్చదనం పరిశుభ్రత పాటించి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పరిచేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఉపాధ్యాయులనుఆదేశించారు .జిల్లాలో గృహ జ్యోతి పథకం అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు..అనంతరం అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు కేంద్రంలోని బియ్యం.పప్పు నూనె, పాలు,కోడి గుడ్ల నాణ్యతను,అంగన్వాడీ ఆయాలను టీచర్ ను అడిగి తెలుసుకున్నారు.రికార్డులు, చిన్నారుల హాజరు తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ సిలబస్ అమలు తీరును పర్యవేక్షించిన సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు వయస్సుకు తగ్గ బరువు ఉండే విధంగా పౌష్టికాహారం అందించాలని చెప్పారు. చిన్నారుల రోజువారీ హాజరు, లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీకి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యాప్లో నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్రాలకు సరఫరా అయ్యే నిత్యావసర సరుకుల నాణ్యతను పర్యవేక్షించాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ,రవితేజ అంగన్వాడీ టీచర్ సునీత , ఏఎన్ఎం సులోచన,ఆశ వర్కర్ మంజుల సంబంధిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఎంపిడిఓ ఆంజనేయులు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతు నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిన్న ఉదయం పులిహోర తిని 10 మంది చిన్నారులు అశ్వస్తకు గురికావడం విషయాన్ని తెలుసుకుని హాస్టల్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను, వంటగదిని, వసతి గృహాన్ని పరిశీలించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నిర్వాహకులకు, వంట మనుషులకు తగు సూచనలు చేశారు.

# కోరుట్ల మండల తాజా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని హైదరాబాదులో సర్పంచుల నిరసన ధర్నాకు రాష్ట్ర వ్యాప్త పిలుపును ఇవ్వగా, కోరుట్ల మండల తాజా మాజీ సర్పంచ్ లను కోరుట్ల పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో అభివృద్ధి కోసం సర్పంచులు అప్పులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు పారిశుద్ధ్య నీటి, అన్ని రకాల వసతులను కల్పించడంలో సర్పంచులు చేసిన కృషి అనిర్వచనీయమైనదని అలాంటి వారికి పెండింగ్ బిల్లులు చెల్లించి చేదోడుగా నిలవాల్సిన ప్రభుత్వం పెండింగ్ బిల్లులను అమలు చేయకపోవడమే కాకుండా గ్రామ అభివృద్ధి చేసిన సర్పంచులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ నీచమైన పనికిమాలిన చర్యగా భావిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ ఈ నిర్బంధాలను గమనిస్తున్నారని, రానున్న గ్రామ స్థాయి ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు. అరెస్ట్ అయినా వారిలో తాజా మాజీ సర్పంచులు భాస్కర్ రెడ్డి, అంజయ్య, రాజనర్సు, రాధా సందయ్య, నూతిపెల్లి ముత్తయ్య, చెప్యాల నరసయ్య, కోరెపు రవి తదితరులున్నారు.

# మైన డ్రైవింగ్ ప్రమాదకరం మరియు చట్టప్రకారం నేరం

- సిద్దిపేట గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల రోడ్డు నిబంధనల గురించి అవగాహన
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి
- రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి
- సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.



ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ విజయ్ కుమార్, అధ్యాపకులు, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# మెదక్ మున్సిపాలిటీలో నీ పలు వార్డులలో ఫ్రైడే, డ్రై డే కార్యక్రమం జరిగింది.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: మెదక్ పట్టణంలోని 4 , 09 , 10 ,11 , 15 , 19 , 22 , 23 , 25 ,27, 31 వార్డులలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రజలకు దోమలు అభివృద్ధి చెందే ప్రదేశాలైన తాగి పడేసిన కొబ్బరి బొండాలు హౌసులు పూల కుండీలు టైర్లు మొదలగు వాటిలో నిలువ ఉన్న నీటినితొలగించుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివిధ గౌరవ వార్డు కౌన్సిలర్లు శానిటరీ ఇన్స్పెక్టర్ హెల్త్ ఇన్స్పెక్టర్ వార్డు ఆఫీసర్లు ఆశ కార్యకర్తలు ఆర్పిలు మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పట్టణ ప్రజలు మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొని అవగాహన చేయడం జరిగింది

## అభివృద్ధి ప్రదాత మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 : నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, మూసుకు మోహన్, ఏలేటి రాములు, కొమ్ముల శ్రీనివాస్, మల్లారెడ్డి, ఏలేటి విజయ్, ముసుకు ముత్తన్న, బద్దం సాగర్ రెడ్డి, జెడి చందా రవి, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను ముప్కాల్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలా అభివృద్ధికి కృషి చేసిన నేత అని వారు కొనియాడారు. ముందుగా భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు సీట్లు తినిపించుకొని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలపై ఈనెల 7న మెదక్ జిల్లా కేంద్రంలో వికలాంగుల సభ.

- వికలాంగుల జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి పాండు ఆధ్వర్యంలో నిర్వహణ.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2:మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మెదక్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాచిపల్లి పాండు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా కమిటీ పిలుపుమేరకు వికలాంగుల సమస్యలపై ఈనెల 7న మెదక్ జిల్లా కేంద్రంలో వికలాంగుల సభను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు కళ్ళ జంగయ్య,రాంబాబు, సుజాత, సూర్యవంశీ విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన వికలాంగులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో వికలాంగులకు పెన్షన్ 4000 నుండి 6000 వేల రూపాయల వరకు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రకారం తమకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని వారు అన్నారు. వికలాంగుల పెన్షన్ పై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఆగస్టు నెల నుండి ఇవ్వాలని లేని యెడల ఈ నెల 28న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వికలాంగులు హెచ్చరించారు. అదేవిధంగా మొన్న వికలాంగులను ఐపీఎస్ అధికారి స్మిత సబర్వాల్ విమర్శించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ విషయంలో ఆమె వికలాలకు క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెట్టు గంగారం మాట్లాడుతూ ఈనెల 7న మెదక్ పట్టణంలో జరిగే వికలాంగుల సభను విజయవంతం చేయుటకు బీసీ సంఘం తరఫున పూర్తి మద్దతును ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న వికలాంగులకు వారి సమస్యలపై స్పందించి వెంటనే వారికి న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంధి గళ్ళ భూమయ్య,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుమార్, మండల అధ్యక్షుడు ఎర్రగోళ్ల మహేష్,పాతూరి శ్రీనివాస్, ఎల్లం,చేగుంట మండల అధ్యక్షుడు వసురాం,గురు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 నుంచి ౯ వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.

- పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం, పచ్చదనం.
- ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల ఏర్పాటు.
- ఇక పై ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం రోజుగా నిర్వహణ.
- వన మహోత్సవం క్రింద మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలి.
- స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: ఆగస్టు 5 నుంచి 9 వరకు గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీ ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు,పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని,ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా,ఇంకుడు గుంతల నిర్మాణం,ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన,వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు,ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని , మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగానియమించాలనిగ్రామ స్థాయి బృందంలో పంచాయతీ కార్యదర్శి,ప్రత్యేక అధికారి ఆశా వర్కర్, గ్రామ సంఘంలోని 3 ఆఫీస్ బేరర్స్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది , వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్/కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి, రిసోర్స్ పర్సన్స్ అధ్యక్షుడు ఉంటారని సీఎస్ తెలిపారు. గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ ,డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తు లో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం - పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని సీఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని మాట్లాడారు .అన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు..కాంగ్రెస్ నో గ్యారంటీ..!?

- బీఆర్ఎస్ నేత, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 02: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నేడు ఆ స్కీములను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కనీసం బడ్జెట్ లోనైనా పథకాలకు భరోసా దక్కలేదని, ఆశించిన స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా ప్రజలను వంచిందని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో 13 హామీలు ఉన్నాయని, ప్రస్తుతం కేవలం నాలుగు మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చి 8 నెలల కాలం గడిచినప్పటికీ 6 గ్యారంటీల అమలుకు అతిగతిలేదన్నారు. బడ్జెట్ లో కొన్నింటికి నామమాత్రపు నిధులు కేటాయించి.. బడ్జెట్ లో కొన్ని అంశాలను పేర్కొని.. కొన్నింటి అమలు ఊసే లేకుండా చేశారని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు సహాయం లేదని, రైతు భరోసాకు.. భరోసా లేదని, ఇందిరమ్మ పథకం, యువ వికాసం, చేయూత లాంటి స్కీముల భవిష్యత్ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. 6 గ్యారంటీలకు.. నో గ్యారెంటీ స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలతో ప్రజలను మోసగించి.. ఓట్లను దండుకుందన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడి.. స్కీముల పేరిట నమ్మించి.. మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు సహకరించిన ప్రజా ప్రభుత్వానికి. కృతజ్ఞతలు.

- యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు. మద్దికుంట దయానంద్.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి రామారెడ్డి 30 ఏళ్ళ వర్గీకరణ పోరాటానికి సుప్రిం కోర్ట్ తీర్పు. రావడానికి సహకరించిన. తెలంగాణ ప్రభుత్వనికి. ప్రభుత్వం ఏర్పడిన కొద్దీ రోజులకే. మంత్రి. దమొదర రాజానర్సింహా. నేత్రుత్వం లో శాసనసభ్యులు. అందరు కలిసి. అడ్వాకెట్ జనరల్ ను సుప్రీం కోర్ట్ కు పంపి వర్గీకరణ కు సహకరించిన. తెలంగాణ ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి . ఉప ముఖ్యమంత్రి. బట్టి విక్రమార్క కృతజ్ఞతలు. గత ప్రభుత్వం. ఎస్సీ వర్గీకరణ కు సహకరించకుండా. అఖిల పక్షాన్ని ఢిల్లీ కి పంపిస్తామని చెప్పి పది సంవత్సరాలు. కాలయాపన చేసి మాదిగలను మాదిగ ఉప కులాల ను మోసం చేసింది. కానీ ప్రజా ప్రభుత్వం. వచ్చిన కొద్ది రోజులకే. ఎస్సీ వర్గీకరణ కు సహకరించిన ప్రజా ప్రభుత్వనిజకి కృతజ్ఞతలు. మండల యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు. దయానంద్

# ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కు సుప్రీంకోర్టు తీర్పు సంచలన నిర్ణయం పట్ల ఎమ్మార్పీఎస్ హర్షం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2): ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పు సంచలన నిర్ణయం పట్ల హర్షం ఎస్సీ రిజర్వేషన్ ను ఏబిసిడిలుగా వర్గీకరించాలని మాన్య శ్రీ మందకృష్ణమాదిగ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మంది యువకులతో ఎం ఆర్ పి ఎస్ ఏర్పడి 30 సంవత్సరాలు అవుతుందని నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం వంగూరి రాంప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వంగూరి రాంప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ మాదిగల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని గడగడలాదించిన వ్యక్తి మందకృష్ణ మాదిగ గారు. 2004లో మాలలు సుప్రీం కోర్టులో వేసిన కేసును నేడు తిరస్కరిస్తూ ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు [redacted] నాయకులు

# శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న శ్రీ మారుతి కిరణ్ బూనేటి





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 3 పరిగి మండలం రాపోల్ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లి ని మరియు మైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు ,కేంద్ర టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు హరికృష్ణ , బిజెపి సీనియర్ నాయకులు వెంకటయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు , బిజెపి యువ నాయకులు నరసింహ , ప్రవీణ్ , వెంకటేష్ , రాధాకృష్ణ ,అశోక్ మురళి ,శ్రీనివాస్ ,నర్సిములు , తిరుపతి ,శేఖర్ ,వినయ్ , మహేష్ , హరీష్ ,సాయి , లడ్డు ,మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది...

# మాదిగల ఏబిసిడి కల నెరవేరింది.

**- మాదిగ మహిళ పనులు వర్షం వ్యక్తం చేశారు.**
**- నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.**
**- ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో మాదిగ సంఘం మహిళలు మోడీ చిత్రపటానికి పాదాభిషేకం చేశారు.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: ఎన్నో సంవత్సరాల కళ నెరవేరడంసంతోషదాయకమని మాదిగ సంఘం మహిళలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పైన కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో మాదిగ సంఘం మహిళలు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకురాలు అయితారం సంగీత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పైన కోర్టు తీర్పు అనుకూలంగా రావడం చాలా సంతోషదాయకమని అన్నారు.మాదిగల హక్కుల కోసం అనేక మంది పోరాటాలు చేయడం జరిగిందని,బీజేపి ప్రభుత్వం మాదిగల పక్షాన వారికి అండగా నిలిచిందని అన్నారు.



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నర్సిపల్లి పద్మ తిప్పాపురం మహేష్ చిగురు మామిడి ఏసు, మమత, రేణుక, అనిత, సుగుణ, లత, భంజర్ దొడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ దోమ మండల కార్యవర్గ సమావేశానికి హాజరైన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 3 దోమ మండల్ దాదాపూర్ గ్రామంలో అధ్యక్షులు అనంతయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు ,శ్రీ మారుతీ కిరణ్ బూనేటి , బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య ఈ సందర్భంగా మారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం లో రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని చేవెళ్ల ఎంపీ శ్రీ కొండ విశ్వ రెడ్డి సహకారంతో దోమ మండలం జడ్పిటిసి అదేవిధంగా మండలంలోని అత్యధిక ఎంపీటీసీలను, సర్పంచ్లను, వార్డు నెంబర్లను, కైవసం చేసుకోవాలని పరిగి గడ్డమీద కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగింది కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...

# సానిటరీ ఇన్స్పెక్టర్ లు జవాన్ లతో పారిశుద్ధ్య నిర్వహణపై సమావేశం

**- సిద్దిపేట మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి పట్టణంలో ఎక్కడా కూడా అపరిశుభ్రత ఉండకుండా చూడాలని ప్రతిరోజు ఉదయాన్నే తమ తమ వార్డులలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఉదయం పారిశుద్ధ్య కార్మికుల హాజరుకు హాజరై వెంటనే వార్డులలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించలన్నారు. రాత్రి పూట పారిశుద్ధ్య పనులు సరిగా నిర్వహించాలని పట్టణంలోని మెయిన్ రోడ్డు రాత్రి వేళలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తాం కాబట్టి రోడ్డుకు , డివైడర్ కి మధ్య ఇసుక,దుమ్ము లేకుండా శుభ్రం చేయాలన్నారు. వర్షాకాలం కాబట్టి ఎక్కడైనా యు జి డి సమస్యలు తలెత్తినట్లైతే అట్టి సమస్యను జవాన్ ల సహకారం తో యు జి డి సిబ్బంది పరిష్కరించాలన్నారు. వర్షాకాలం వార్డులలో పర్యటిస్తున్న సమయంలో ప్రజలకు పరిశుభ్రత పైన నీరు నిల్వ ఉ ండకుండా చూసుకోవాలని , డెంగ్యూ , మలేరియా వ్యాధుల



బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ సిద్దిపేట గా తీర్చిదిద్దుతున్నమని కావునా అందరు మరింత కృషితో శ్రమించలన్నారు. సమావేశంలో వనిత,సతీష్,మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్) లు మరియు జవాన్ లు పాల్గొన్నారు.

# ధర్మం గెలిచింది ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పునివ్వడం శుభ పరిమాణం మాజీ ఎంపిటిసి ఆ రాములు

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 3 దోమ మండల్ బొంపల్లి గ్రామ వాసులు మాజీ ఎంపీటీసీ రాములు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ తీర్పును స్వాగతిస్తున్నాం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు ఈ తీర్పుతో మా మాదిగ బిడ్డల చిరకాల వాంఛ నెరవేరింది ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి మా మాదిగ జాతి బిడ్డల తరపునుండి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలంగాణ ఉద్యమం నుంచి బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి మాదిగ నేతల బృందంతో ప్రధానినీ కలిసి తీర్మాన కాపీ



అందించిన కేసీఆర్ మాదిగ పోరాట అమరులను ఆదుకున్నది బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ చేసిన కృషిని మాదిగ సమాజం గుండెల్లో పెట్టుకుంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలి. రాగాపురం రాములు.బొంపల్లి మాజీ ఎంపీటీసీ శుభాకాంక్షలు తెలిపినారు...

# స్నేహ జ్యోతికి దరఖాస్తు చేసుకోండి.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: గృహజ్యోతి రానివారు, అర్హులైన వారు సంబంధిత విద్యుత్తు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మెదక్ జిల్లా విద్యుత్తు అధికారి జానకి రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి కల్పిస్తామన్నారు. గృహ జ్యోతి రానివారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, విద్యుత్ బిల్లులను కలిపి మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యుత్తు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు ఊరేగింపు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 3 కుకచర్ల మండలం అంగన్వాడి ఈ కార్యక్రమంలో బోనాల పండుగ సందర్భంగా బోనాలు ఊరేగింపు కార్యక్రమం రజక సంఘం నుండి బోనాలు తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ రజక సంఘం మండల అధ్యక్షుడు టీ రాములు వెంకటయ్య .శ్రీనివాస్ గోపాల్ అంజిలయ్య భీమయ్య గోపి రాజు మహిళలు చిన్నారి మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది...

# చిన్నారులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ పరిగి అసెంబ్లీ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 3 పరిగి పట్టణ కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో శ్రీమత ఫ్లెక్సీ ప్రింటర్ వెంకటయ్య పిల్లల నూతన వస్త్రా అలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు కేశవులు ,కేంద్ర టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు హరికృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది...

# పిడుగుపాటుతో ఆవు మృతి.

తెలంగాణ కేరటం మద్దూరు ప్రతినిధి ఆగస్టు(2). మద్దూరు మండలం రేబర్తి గ్రామానికి చెందిన ఎర్ర బచ్చల బాలమల్లు (తండ్రి) ఐలయ్య తన వ్యవసాయ బావి దగ్గర నిన్న రాత్రి పిడుగుపాటుకు ఆవు మృతి చెందడం జరిగింది సుమారు 50వేల ఆస్తి నష్టం జరిగిందని రైతు బోరున విలపించాడు.వెంటనే ప్రభుత్వం తరఫున తమని ఆదుకోవాలని కోరారు.



# మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యేను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 : నిజామాబాద్ జిల్లా మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, బాల్కొండ నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. నాయకులు.వెంకటేష్ గౌడ్, ముత్యం రెడ్డి, రాజేందర్ పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తరలివెల్లి, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చాలు అందించి, స్వీట్లు తినిపించి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు, అభినందనలు స్వయంగా తెలియజేశారు.

# ఆడబిడ్డలను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ రాజకీయాలు

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్**
**- పిఎసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్**

దుబ్బాక:ఆగస్టు02,(తెలంగాణ కెరటం) ఆడబిడ్డలను అడ్డం రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్,పిఎసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ అన్నారు.ముఖ్యమంత్రి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్,కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మలను శుక్రవారం రోజు దుబ్బాక పట్టణంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనం తప్ప తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ పై చర్చ జరగకుండా ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా చేస్తున్నారని అన్నారు.కౌశిక్ రెడ్డి శేవా రాజకీయం ద్వారాఎమ్మెల్యేగా గెలిచి విచ్చలవిడిగా మాట్లాడుతున్నాడని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలలోపే ఇచ్చినటువంటి హామీలన్నీ అమలు చేస్తుందని అది జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ లేనిపోని ఆరోపణలు చేస్తుందనివారు అని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క



మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశారు.
ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగకుండాప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కుట్రను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క బాల వెంకన్న,జిల్లా నాయకులు తునికి సురేష్,రైతు సంఘం నాయకులు చంద్రారెడ్డి,మున్సిపాలిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్,మహిళా మున్సిపల్ అధ్యక్షురాలు దాసరి లక్ష్మి,బాస మధు,దుండడి శ్రీనివాస్,ఫ్యాక్స్ డైరెక్టర్ బోయ యాదగిరి, గడ్డం శ్రీనివాస్ గౌడ్,అనంతుల స్వామి,రఘు,గడ్డమీది స్వామి,పుట్ట బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సాధికారత ముస్లిం మహిళల విజయం

స్టేట్? బ్యూరో, ఆగష్టు02 (తెలంగాణ కెరటం): వ్యక్తిగత ఆకాంక్షలను.. సామాజిక నిబంధనలు తరచుగా కమ్మివేసే ఈ దేశంలో, అత్యంత కఠినమైన ఆంక్షలను చీల్చుకుంటూ ముస్లిం మహిళలు పొందిన ఎన్నో విజయ గాథలు ఉజ్వల భవిష్యత్ పట్ల ఆశ, పురోగతికి దీపస్తంభాలుగా నిలుస్తాయి. ఇలాంటి కోవకి చెందినవే కేంద్ర సివిల్ సర్వీసు 2023 ఫలితాలు, వీటిలో వార్దా ఖాన్, సైమా సెరాజ్ అహ్మద్ వంటి స్ఫూర్తిదాయకమైన ముస్లిం మహిళలు చాలా మందికి కలలుగానే ఉన్న దాన్ని సాధించారు. వారి ప్రయాణాలు కేవలం వ్యక్తిగత విజయాలే కాక పట్టుదల, కృషి, ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా సామాజిక, ఆర్థిక అడ్డంకులను అధిగమించే విస్తృత కథనాన్ని ప్రతిబింబిస్తాయి. వారి విజయం పితృస్వామ్య సామాజిక, తిరోగమన సాంస్కృతిక బంధాల ద్వారా కట్టుబడిన వేలాది మంది ముస్లిం మహిళలకు ఆకాంక్షలను అందిస్తుంది. వార్దా ఖాన్, ఒక కార్పొరేట్ ఉద్యోగి. ఆమె 2021లో తన ఉద్యోగాన్ని వదిలిపెట్టి పబ్లిక్ సర్వీస్‌పై మక్కువ తో చదువు కొనసాగించారు, ఆమె మొదటిసారి విఫలమైన కానీ రెండవ ప్రయత్నంలో 18వ ర్యాంక్‌ను సాధించింది. 'ఇండియన్ ఫారిన్ సర్వీసెస్' ఎంపిక చేసుకొని ప్రపంచ వేదికపై దేశ వృద్ధికి దోహదపడాలనే ఆమె ఆలోచనను తెలుపుతుంది. అదేవిధంగా, నాజియా పర్వీన్ గిరిదిహ్ నుండి సివిల్ సర్వెంట్ అయ్యే వరకు ప్రయాణం ఆమె చిన్ననాటి కల కోసం చేసిన ఆమె నిర్విరామ కృషి తెలుపుతుంది. నాజియా అచంచలమైన నిబద్ధత, జామియా మిలియా ఇస్లామియా కోచింగ్ చివరకు ఆమె 670వ ర్యాంక్‌ను సాధించింది. తండ్రి ప్రోత్సాహం, కుటుంబ మద్దతు, స్వీయ-అవగాహన ఆమె కలను సాధించేలా చేసింది.



అలాగే 165 వ ర్యాంకు పొందిన కోల్‌కతాకు చెందిన ఖాన్ సైమా సెరాజ్ అహ్మద్ కూడా ఈ పట్టుదలకు అద్దం పడుతున్నారు, "వైఫల్యాలు నిరుత్సాహపరుస్తాయి, కానీ మనం ఎల్లప్పుడూ ఆశావాదంతో దానిని ఎదుర్కోవచ్చు" సైమా ఈ మాటలు విజయవంతమైన మహిళల సాధానీకరణాన్ని ప్రతిబింబిస్తుంది. ఎదురుదెబ్బలను అడ్డంకులుగా కాకుండా సోపానాలుగా చూడగల సామర్థ్యం.ఈ మహిళల విజయాలు మైనారిటీల బలాన్ని పెంచే విస్తృత ధోరణిలో భాగంకేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ వంటి పోటీ పరీక్షలలో ముస్లింల ప్రాతినిధ్యం ఈ సంవత్సరం ఇంకా పెరిగింది. వీరేకాకుండానౌషీన్, అర్పా ఉస్మానితో సహా, ఫర్హీన్ జాహిద్, అరీబా సఘీర్ వంటి ఇతర ముస్లిం మహిళలు ఈ పరీక్షలలో విజయం పొంది అనేక మంది యువ ఔత్సాహికులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.ఈ విజయాలు ముస్లిం మహిళలు సమాజంలో అవరోధాలను అధిగమించి వారి లక్ష్యాల పట్ల విశేషమైన అంకితభావాన్ని నొక్కి చెపుతున్నాయి. పట్టుదల, నిరంతర శ్రమకు ఈ విజయాలు ఉదాహరణలు భవిష్యత్తులో ఇలాంటి విజయగాథలు ఎన్నో ఉద్భవించేలా స్ఫూర్తుకొస్తున్నాయి.

# గీత కార్మికుల హక్కులకై పోరాడుదాం....

**- కేజికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏంవి. రమణ**

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి/ కొమురవెల్లి ఆగస్టు 02: అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడాలని,అలానే సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కేజికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏంవి రమణ. పిలుపునిచ్చారు.శుక్రవారం కొమురవెల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశనికి హాజరైన రమణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 2వ తేదీ నుండి ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టి సేఫ్టీ మోకులు వృత్తి చేసే వారందరికి ఉచితంగా ఇవ్వాలని అన్నారు.గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షలకు ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చి 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా



4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించి ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షుడు కోహెడ కొమురయ్య, జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, జనగామ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, బాల్నే వెంకట మల్లయ్య, శ్రీనివాస్,లింగంపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పశు డాక్టర్ లేని దవాఖాన కు మేక పిల్లను కట్టి నిరసన



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా. ప్రతినిధి 3 ఈ ఆసుపత్రి కు ఎప్పుడు తాళమే. ఉంటుంది. పశువులకు వైద్యం చేయడానికి పశువుల డాక్టర్ రాడు పశువులకు వైద్యం చేయుడు డాక్టర్ రాకపోవడం ఆసుపత్రి తెరవకపోవడంతో నిరసనగా వికారాబాద్ జిల్లా దారూర్ మండలం నాగారం గ్రామం లో దశరథ్ అనే ఓ రైతు వైద్యం అందక చనిపోయిన తన ఒక మేక పిల్లను ఆసుపత్రి పైన ఉన్న బోర్డు దగ్గర కట్టేసి నిరసన తెలిపిన పరిస్థితి. పశువులకు వైద్య అందక గ్రామంలో చాలా మేకలు పశువులు చనిపోతున్నాయని సమాచారం...

# పాత రిజర్వేషన్లే కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు

**– రేవంత్ రెడ్డి ఇంటెలిజెన్స్ , ఆయనకు ఉన్న రాజకీయ చతురత తెలంగాణ లో ఏ రాజకీయ నాయకుడికీ లేదు అనడం లో ఏ మాత్రం సందేహం లేదు**



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగ ప్రతినిధి 3 దానికి బెస్ట్ ఎక్సమ్పు పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లురిజర్వేషన్లు పాత వాటినే కొనసాగిస్తున్నారు ఎందుకంటే 2019 జనవరి లో జరిగిన పంచాయతీ, మండలం పరిషత్, జిల్లా పరిషత్ మరియు పి ఏ సి స్ ఎన్నికలలో 90% కి పైగా తెరాస పార్టీ కి సంబంధించిన అభ్యర్థులే గెలిచారుఅంటే 90% కి పైగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారుపాత రిజర్వేషన్లే ఉంటే రేవంత్ రెడ్డి కి ఏమి లాభం (1) ఇప్పుడు స్థానికంగా ఉన్న మ్మెల్యే లకు ఎవరికి టికెట్ ఇవ్వాలి అనేది పెద్ద సమస్య ఉండదుఎవరైతే ఆ రోజు పార్టీ కోసం నిలబడి ఓడిపోయారో వారికే సులువుగా ఇవ్వవచ్చు.(2) 2019 లో ఓడిపోయిన అభ్యర్థులకు టికెట్ ఇవ్వడం వలన వారికి ప్రజల్లో సానుభూతి బాగా ఉంటుంది మరియు ప్రభుత్వంలో ఉంటారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సునాయాసంగా 90% మంది గెలుస్తారు. ఆవిధంగా అభ్యర్థిని నిర్ణయించడం లో మరియు గెలుపు కోసం చేయాల్సిన కఠినమైన పనిని సులభతరం చేసారు...

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**–మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**– బాధితులకు చెక్కుల అందజేత.**



మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 2 (తెలంగాణ కెరటం) మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన టి అంజనేయులు, జి.సవితలు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స కోసం జాయిన్ కావడంతో డబ్బులు లేక వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతుండగా మూడు చింతలపల్లి మాజీ వైస్ ఎంపిపీ శ్రీనివాస్ రెడ్డి మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షులు బోమ్మలపల్లి నర్సింహ్మా యాదవ్ లు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుక రాగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అంజనేయులు కు 41,500/-,జి సవితకు 55,000/- వెయ్యిల రూపాయలు శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు వజ్రేష్ యాదవ్ నివాసంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి, వజ్రేష్ యాదవ్, కార్పోరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఆపత్కాలంలో ఎంతోమంది నిరుపదలకు ఆసరగా నిలుస్తుందన్నారు. పేద ప్రజలను ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం ఆగస్టు 02 : మండలంలోని రేగులపల్లి గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు శుక్రవారం రోజున సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా బూర మురళి, ఉపాధ్యక్షునిగా బూర రవి, కోశాధికారిగా బూర రఘుపతి, సహకార్యదర్శిగా బూర రాములు, కార్యదర్శి గా బూర చిన్న భూమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అప్పటివరకు అధ్యకుడిగా వ్యవహరించిన చేరాల సంతోష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కులపెద్ద బూర రామస్వామి, సభ్యులు బూర శ్రీనివాస్, మధు, శ్రీనివాస్, సంపతి, మనోహర్, జనార్ధన్, రమేష్, లచ్చయ్య, శంకరయ్య, తిరుపతి, కనకయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల ఆకస్మిక తనిఖీ చేసిన ట్రైనింగ్ కలెక్టర్.



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 02 చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం,కస్తూరి బాయ్ గాంధీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్స్ లలో విద్యార్థులకు కల్పిస్తున్న తాగునీరు,రోజు వారి భోజనాలు,దోమల నివారణకు కల్పిస్తున్న చర్యలు,క్రీడా సామాగ్రి మొదలైన మౌలిక వసతులను గురించి హాస్టల్స్ వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థుల హాజరు,రోజువారీ మెన్,పలు రికార్డులను పరిశీలించారు. హాస్టళ్లలో ఏవైనా మౌలిక సదుపాయాల సమస్యలు ఉంటే పై అధికారులకు తెలియపరిచాలన్నారు. ఈ సందర్భంగా వారివెంట చిగురుమామిడికి బదిలీపై వచ్చిన తహశీల్దార్ ఎం రమేష్,మండల అభివృద్ధి అధికారి ఖాజా మొయినోద్దీ,ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐలు సంతోష్ కుమార్,అరుణ్ కుమార్,ఎంపిఓ శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఫలించిన ఎస్సీ వర్గీకరణ బిల్లు

**– పిట్లం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం కృష్ణారెడ్డి**



ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిందని గురువారం సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పాసైన సందర్భంగా పిట్లం మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన యువకులకు ఈ బిల్లు కోసం కృషి చేసిన మేధావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆలస్యం కావద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో కమిటీ వేసి వారిని ఢిల్లీకి పంపి బిల్లుపై సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. నేటి ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అవ్వడం కోసం వారు చేసిన కృషి ఎస్సీ వర్గాల అభివృద్ధిపై వారికి ఉన్న చిత్త శుద్ధి ని తెలియజేస్తుందన్నారు. ఈ బిల్లు ద్వారా ఎస్సీ ఉద్యోగ నియామకాల్లో రాజకీయ అవకాశాలలో లబ్ధి చేకూరుతుందన్నారు . ఈ సందర్భంగా పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎస్సీ వర్గాల ప్రజలకు అభినందనలు తెలిపారు.

## పెన్షన్ పంపిణీకి అధికారులు సాహసం



ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాంతో పెన్షన్ పంపిణీకి అధికారులు సాహసం చేస్తున్నారు. పెదబయల మండలం గిన్నెలకోట వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు సచివాలయ సిబ్బంది పెద్ద సాహసమే చేసింది. తాడు సాయంతో వాగు దాటి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు.

## చిగురుమామిడి నూతన తహసీల్దార్ గా ఎం రమేష్ నియామకం



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 02 చిగురుమామిడి మండల నూతన తహసిల్దార్ గా ఎం.రమేష్ శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. ఆయన కరీంనగర్ నుండి బదిలీపై వచ్చారు.గతంలో పనిచేసిన ఇప్ప నరేందర్ గన్నేరువరం మండలానికి బదిలీపై వెళ్లారు.

## 100 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్




నంద్యాల జిల్లా వేంకటేశ్వరపురంలోని ఒక ప్రైవేట్ స్కూల్/ జూనియర్ కాలేజీలోని విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. సుమారు 100 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, వీరేచనాలతో ఇబ్బందులు పడ్డారు. ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం చికిత్స అందిస్తోంది. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకుంటున్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన



తెలంగాణ కెరటం,ఆగస్టు 02 కౌటాల: అమ్మ శ్రీకాంత్ చారిటబుల్ ట్రస్ట్, బంధం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యూమన్ రైట్ కౌన్సిల్ సంయుక్తంగా శుక్రవారం కౌటల మండల కేంద్రంలోని భారతీయ విద్యా మందిర్ విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోషల్ రైట్స్, హెల్ప్ లైన్ నంబర్స్, సోషల్ మీడియా అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమ నిర్వహణకి సహకరించిన పాఠశాల అధ్యాపక బృందానికి ప్రభుత్వా కళాశాల లెక్చరర్స్ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ రాంటెంకీ మమత, స్వేరోస్ నెట్వర్క్ దొబ్బల మంగెష్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్ పట్లలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.



తెలంగాణ కెరటం మద్దూరు ఆగస్టు(2) ఏబీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టులో అమలైన సందర్భంగా ఈరోజు అర్జున పట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఘమ శాఖ అధ్యక్షులు సింగపాక బాబు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవసాయక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం జరిగింది ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎస్సీ ఎస్టి వర్గీకరణ కు అవిశ్రాంత పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ అన్నారు. చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగపాక కుమార్, మరియు దొంతుల చక్రపాణి అంబేద్కర్ యూత్ ఉపాధ్యక్షులు లింగంపల్లి బాబు లింగంపల్లి రాజు కానాపురం గ్రామానికి చెందిన ఎక్స్ ఎంపిటిసి రమేష్ గారు బరుగు లోకేష్ సింగపక మహేష్ సింగపక పరశురాములు లింగంపల్లి నరేష్ సింగపక రాకేష్ సింగపక రంజిత్ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు చేపట్టాలి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02: ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు జిల్లాలో నిర్వహణపై శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్డబ్ల్యూఎస్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ఈ నెల 5వ తేదీ నుంచి ఈ నెల 9 వరకు స్వచ్ఛదనం.. పచ్చదనం పేరిట పారిశుధ్యం, వైద్య సేవలు, మంచినీటి ట్యాంకులు క్లీనింగ్ చేయుట, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయుట, పచ్చదనం పెంపుకు మొక్కలు నాటడం, జ్వర నియంత్రణ చర్యలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సీజన్ వ్యాధులు ప్రబలే కాలమని అందువల్ల పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టేందుకు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని ఆయన తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు నిర్వహణకు గ్రామ, మున్సిపల్ వార్డుల స్థాయిలో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. 5వ తేదీన గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, మహిళా సంఘాలు, యువత, ప్రముఖులతో కార్యక్రమం నిర్వహణ యొక్క ప్రాధాన్యతను తెలియచేయుటకు పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. గామ, మున్సిపల్ స్థాయిలో ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరించుట, అట్టి వ్యర్ధాలతో వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధులపై విద్యార్థులులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రదేశాలను శుభ్రపరచాలని స్పష్టం చేశారు. చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం అమర్చాలని తెలిపారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. 6వ తేది రెండోరోజు తాగునీటి ట్యాంకులు శుభ్రపరచుట, క్లోరినేషన్ నిర్వహించేలా చైతన్యపరచాలని, క్లోరినేషన్ కిట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. మంచినీటి. పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇంకుడు గుంతలు లేని ఇళ్లను గుర్తించి, ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగునీటి చెరువులు, కుంటలు కలుషితం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 7వ తేదిన మురుగుకాల్వలు పూడిక తీయుట, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ ల్లోకి మళ్లించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్లపె గుంతలను మట్టితో పూడ్చి రోలింగ్ చేయాలన్నారు. తాగునీటి చేతిపంపులు, మురుగుకాల్వల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. 8వ తేది నాలుగో రోజు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాదులు డెంగీ, మలేరియా, డయేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జ్వర సర్వే నిర్వహించాలని, జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ వినియోగంలోకి తేవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వీధి కుక్కలు సంచరించే ప్రాంతాలను గుర్తించి యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో కు.ని శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు మున్సిపల్ కమిషనర్, పశు సంవర్థక శాఖ అధికారులు సమన్వయంతో ఏబీసీ కేంద్రాలకు తరలించాలన్నారు. 9వ తేదీన చివరి రోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలు శుక్రవారం డ్రై డేలుగా పాటించుటపై అవగాహన కల్పించాలని అన్నారు. పంచాయతి, మున్సిపల్ వార్డుల్లో శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఈ ఐదు రోజులలో ఎప్పుడైనా వనమోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్ల పక్కన ఎండిపోయిన చెట్లను తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి మొక్కలు నాటాలని, కమ్యూనిటీ ప్లాంటేషన్, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్, ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి ఇంటి పరిసరాల్లో నాటేలా చూడాలని, తెలిపారు. ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహణ నివేదికలు అందచేయాలని ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చేపట్టక ముందు చేపట్టిన తరువాత వచ్చిన మార్పుపై డాక్యూమెంట్ తయారు చేయాలని సూచించారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమ లక్ష్యాలను సాధించుటకు గ్రామాలు, పట్టణంలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ వార్డు టీముల బృందం గ్రామస్థాయి, మున్సిపల్ వార్డు స్థాయిలో కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం విజయవంత మవుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా శ్రమదానం కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. మండల, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, వార్డు ప్రత్యేక అధికారులు కార్యక్రమాలను నిరంతరాయంగా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ . ఆశిష్ సంగ్వన్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్ రావు,డిఆర్డీఓ మన్నే ప్రభాకర్. రంగనాథ్ , డి ఆర్ డి ఓ చందర్, సిపిఓ రాజారం అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలి.

**– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2): నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నూతన భవనాన్ని వైద్య విద్యార్థుల తరగతుల నిర్వహణకు అన్నివిధాలా ఆగస్టు 15 నాటికి సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఉయ్యాలవాడ సమీపంలో 25 ఎకరాల్లో 166 కోట్ల రూపాయలతో నిర్మితమవుతున్న నూతన మెడికల్ కళాశాల భవనం మెడికల్ కళాశాల విద్యా ర్థుల (బాల బాలికలు) ప్రొఫెసర్ల వసతి గృహాలు భవన నిర్మాణ పనులను శుక్ర వారం కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా నిర్మితమైతున్న మెడికల్ కళాశాల తరగతి గదుల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ప్రస్తుతం గత రెండు బ్యాచులకు చెందిన మొదటి, రెండవ ఎంబిబిఎస్ 300 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ తరగతులు ప్రస్తుతం భవనంలో నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరానికి మెడికల్ కళాశాలకు మరో 150 మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ తరగతులు ఈ ఏడాది సెప్టెంబరు 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని ఈ దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కళాశాల భవనం, హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో తరగతి గదులు, ల్యాబ్, ఆధునిక వసతులతో నిర్మించిన ప్రొఫెసర్ గదులు, కిచెన్, హాస్టల్ రూమ్స్, టాయిలెట్స్, వాటర్, పైపింగ్ సిస్టం, ఎలక్ట్రిసిటీని కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులు 90 శాతం పూర్తి అయ్యాయని, చిన్న చిన్న చివరి దశ పనులు ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన మెడికల్ కళాశాల భవనంలో 750 మంది విద్యార్థులు చదువుకునే విధంగా భవన నిర్మాణం, తరగతి గదుల నిర్మాణంతో చేపట్టినట్టు తెలిపారు. కళాశాలలో తరగతి గదులను నాన్ క్లినికల్ సంబంధించి అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీ, సైన్సెస్ మ్యూజియం విభాగాలలో, క్లినికల్ విభాగంలో రేడియాలజీ, ల్యాబ్లు, కళాశాల లైబ్రరీని కలెక్టర్ పరిశీలించి వివరాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీలో వైద్య విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు లైబ్రరీలో పుస్తకాల వినియోగం వసతి భోజనం ఏర్పాట్లపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రిన్సిపల్ తో సమావేశమై వైద్య కళాశాలలో కావాల్సిన వసతుల ఏర్పాట్లు వైద్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గౌసియా, అసిస్టెంట్ డైరెక్టర్ గౌస్, ఆర్ అండ్ బి డిఈ రమాదేవి, దాస్ కన్స్ట్రక్షన్స్ టెక్నికల్ అసిస్టెంట్ వీరేష్ తదితరులు ఉన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎన్ఎస్యుఐ నేతలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2): ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారము అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ పిలుపు మేరకు శుక్రవారం ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరుద్యోగులతో కలిసి స్వీట్లు తినిపించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు యువత వైపే ఉంటుంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని మొన్నటికి మొన్న 11వేలతో డీఎస్సీని వెయ్యడం జరిగింది ఏకకాలంలోనే రైతులకు రుణమాఫీ చేయడం దేశంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయని విధంగా చేయడము అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి ముందుకు కొనసాగుతుందని,ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్. అచ్చంపేట తాలూకా అధ్యక్షులు లద్దు యాదవ్. ప్రధాన కార్యదర్శి సోహెల్. మండల వర్కింగ్ అధ్యక్షులు అంజి యాదవ్. బద్రీనాథ్, ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ ఎంపిటిసి రాములు, ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ , ముత్యాలు, రాజేష్ , రాజు నరేష్, అశోక్ , లాలు శేఖర్ లింగేశ్వర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి ప్రాథమిక పాఠశాలలో మైదాకు పండుగ



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం ఆగష్టు 02 : ఆషాడ మాసం వచ్చిందంటే గోరింటాకు గుర్తుకు వస్తుంది. దీనినే మన తెలంగాణలో మైదాకు అని పిలుస్తాం. మహిళలు, యువతులు, చిన్నారుల చేతులు మైదాకుతో కళకళలాడుతుంటాయి. మైదాకు యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయాలనే తలంపుతో, శుక్రవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారోజు శంకరాచారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఐ. శ్రీవిద్య, కె. ధనలక్ష్మి ల ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు మైదాకు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మైదాకు పెట్టుకుంటే కాళ్ళు, చేతులు, గోళ్ళు శుభ్రపడతాయని, రోగ నిరోధకంగా పనిచేయడం తో పాటు, అంటువ్యాధులను కూడా దూరం చేస్తాయని, శరీరంలోని వేడిని తగ్గించే ఔషద గుణం మైదాకుకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: జిల్లాలో స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిపిఓ యాదయ్య ,జిల్లాలోని ఎంపీడీవోలు ఎంపీ ఓలు పంచాయతీ సెక్రటరీలతో కలసి ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం %–% పచ్చదనం, వనమహోత్సవం అమలుతీరు, చేపట్టాల్సిన వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, మండల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు రోజులపాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో రోజువారీగా చేపట్టాల్సిన పనులపైదృష్టిసారించాలన్నారు. కార్యక్రమ నిర్వహణ పటిష్టంగా జరుగుటకు మండల స్థాయిలో జిల్లా పరిషత్ సీఈఓ, డిఆర్డిఓ, పట్టణాల్లో మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతి నిధులు,స్వయం సహాయక సంఘాలు, యూత్ వార్డు కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాండ్లలో పారిశుధ్య పనులతోపాటు, ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తూ మురుగు కాలువలను శుభ్రం చేయించాలన్నారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. తాగు నీటి వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యా%శీ%కు శుభ్రత, మంచినీటి సరఫరా, నిర్ణీత మోతాదులో క్లోరినేషన్ చేసేలా చూడాలని, 300 చదనపు గజాల ప్లాట్ ఉన్న భవనాలు వర్షపు నీటి నిలువ ఏర్పాట్లను చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, గ్రామాలలో ఫివర్ సర్వే నిర్వహణ, దోమల నివారణకు అయిల్ బాల్స్ ను తయారు చేయించి చేసి మురుకి నీటి నిలువలలో వొదిలే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 'స్వచ్ఛదనం–పచ్చదనం'పై విద్యార్థులకు వ్యాసరచన, పద్య గేయాల పోటీలు నిర్వహించి బహుమతులను అందించి ప్రోత్సహించాలని కలెక్టర్ డీఈవోకు సూచించారు. వన మహోత్సవం కింద గ్రామ పంచాయతీలు,మునిసిపాలిటీలు, పట్టణాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ, భోజి, డిఎం అండ్ హెచ్ ఓ శ్రీరామ్ ఇరిగేషన్ శ్రీనివాసరావు ఈ ఈ పి ఆర్ నర్సింలు ఎస్సీ కార్పొరేషన్ విజయలక్ష్మి, డి.టిడబ్ల్యు.ఓ నీలిమ, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు.



తెలంగాణ కెరటం మద్దూరు ఆగస్టు(2). దూల్మిట్ట మండలం లోని లింగాపూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు జ్యోతి,విజయ, మాట్లాడుతూ సరియైన పోషకారం అందుతుంది. సులువుగా జీర్ణం అవుతాయి,అలర్జీ ప్రమాదాలు తగ్గుతాయి,బ్రెయిన్ డేవపల్మెంట్ అవుతుంది రోగ నిరోధక శక్తి వ్యవస్థ మెరుగుపడుతుంద అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ ఏఎన్ఎం గర్భిణీ బాలింతలు పిల్లల తల్లిదండ్రులు ఆయా మణెమ్మ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

---

పూజా ఖేద్కర్ వివాదం నేపథ్యంలో.. సివిల్ సర్వెంట్ల వికలాంగుల ధ్రువీకరణ పత్రాలపై కేంద్రం దృష్టి సారించింది. ఆరుగురికి సంబంధించిన మెడికల్ సర్టిఫికెట్లను పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం పరిశీలిస్తోంది. వీరిలో ఐదుగురు ఐఏఎస్‌లు, ఒక ఐఆర్ఎస్ ఉన్నారు. కాగా, తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లు సమర్పించిన పూజా ఖేద్కర్ అభ్యర్థిత్వాన్ని యూపీఎస్సీ ఇప్పటికే రద్దు చేసింది. ఆమె దుబాయ్ పారిపోయినట్లు సమాచారం.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో పచ్చదనం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 : నిజామాబాద్ జిల్లాబాల్కొండ నియోజకవర్గం లోని అన్ని మండలాల లో గల అన్ని శాఖల అధికారులకు ఈనెల ఐదు నుండి, 9వ తేదీ వరకు ఐదు రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు అన్ని శాఖల అధికారులకు జారీ చేశారు. దీంతో ప్రభుత్వం అమలు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలు సక్రమంగా గ్రామీణ ప్రాంతాలలో జరిగేలా ఆయా మండలాల, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ , మండల పరిషత్ ఎంపీడీవోలు, మండల ఎం. జి. ఎన్. ఆర్. ఈ.జీ.ఎస్.అధికారులు, ఐ.కె.పి. మండల అధికారులు, మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారులు, మండల అగ్రికల్చరల్ అధికారులు, మండల అంగన్వాడి సూపర్వైజర్లు, ఇరిగేషన్ అడిషనల్ ప్రాజెక్ట్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విభాగం అధికారులతో పాటు, ఆర్. అండ్ .బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వం అమలు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనంపై అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి, అన్ని శాఖల అధికారులకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనంపై కార్యక్రమాలను ఈనెల ఐదు నుండి తొమ్మిదవ తేదీ వరకు ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, జిల్లా కలెక్టర్ ఆయా మండలాల అన్ని శాఖల అధికారులకు ప్రభుత్వం జారీచేసిన సర్క్యు లర్ల నెంబర్ బి.4/,364/జారీ చేశారు. ప్రభుత్వ సర్కులర్ జీవోల మేరకు అన్ని మండలాల అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనంపై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించి, ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహించేలా ప్రణాళికను సైతం రూపొందించి, ప్రభుత్వఆదేశాల మేరకు చిత్తశుద్ధితో కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సర్కులేషన్లో వివిధ మండలాల అధికారులకు, వివిధ శాఖల మండల అధికారులకు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముప్కాల్ మండల ఎం.పీ.డీ.వో, ముజాఫరుద్దీన్ ఈనెల మూడవ తేదీ శనివారం రోజు ముప్కాల్ మండల పరిషత్ కార్యాలయంలో అన్ని వివిధ శాఖల, అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ముప్కాల్ మండల ఎంపీడీవో ముజాఫరుద్దీన్ శుక్రవారం రోజున తెలిపారు.

## మానకొండూర్ నియోజకవర్గానికి రూ.2కోట్ల 27లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

**– ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**




తెలంగాణ కెరటం బెజ్జంకి మండల ప్రతినిధి ఆగష్టు 02 : ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మానకొండూర్ నియోజకవర్గానికి రెండో విడుతగా 2,27,82,000 రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. తొలి విడతలో నియోజకవర్గానికి 295 మందికి 56 లక్షల 74వేల రూపాయలు మంజూరు కాగా, రెండో విడతలో 992 మందికి 2 కోట్ల 27 లక్షల 82 వేలను కలుకొని ఇప్పటి వరకు మొత్తం 2,84,56,000 రూపాయల చెక్కులు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. ఇందులో బెజ్జంకి మండలానికి సంబంధించిన 94 మందికి 24,52,500 రూపాయల చెక్కులు మంజూరయ్యాయని, వీటిని మండలాల వారీగా పంపిణీ చేస్తామని, అందరికీ సమాచారం అందించే ప్రక్రియను క్యాంపు కార్యాలయం ద్వారా చేపట్టినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెండింగ్ లో ఉన్న వాటిని కూడా మంజూరి చేయిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

## పేకాట ఆడుతూ 07 మంది పై కేసు



తెలంగాణ కెరటం: సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సిర్గాపూర్ మండల్ లో గల ఈ రోజు మధ్యానం 3 గంటలకు బొకస్గాం గ్రామం లో ఉపాసే వైద్యనాథ్ ఇంటి వద్ద పేకాట ఆడుతున్నారు అని నమ్మదగిన సమచారం రావడం తో వెంటనే ఎస్ ఐ సిబ్బంది తుకారాం, మచెందర్, కరుణాకర్ కలిసి రైడ్ చేయగా 07 మంది పేకాట ఆడుతుండగా పట్టుకోవడం జరిగింది మరియు వారి వద్ద మొత్తం 5,420/– రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది మరియు వారిని అరెస్ట్ చేసి కోర్టు లో ప్రవేశ పెట్టడం జరుగుతోంది. ఎవరైన పేకాట ఆడితే కాఠీన చర్యలు తీసుకోవడం జరుగుతుంది,దాని వల్ల సంసారాలు నాశనం అవుతాయి,అప్పుల పాలు అవుతారు,అది ఒక వ్యసనం లాగా మారుతుంది కావున ఎవరన్నా పేకాట అడుతే తాట తీస్తాం,ఎవరైన ఉరుకునే ప్రసక్తే లేదు .

## 1.82 లక్షల కోట్లకు జీఎస్టీ వసూళ్లు

జీఎస్టీ వసూళ్లు ప్రతీ నెల కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. జూలై నెలకుగాను రూ.1.82 లక్షల కోట్ల వసూలైనట్లు కేంద్రం వెల్లడించింది. గతేడాది ఇదే నెలలో వసూలైనదాంతో పోలిస్తే 10% అధికం. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత మూడో అతిపెద్ద వసూలు ఇదే కావడం విశేషం. అలాగే జులైలో మొత్తం రిఫండ్‌లు రూ.16,283 కోట్లుగా ఉన్నాయి. ఇక రాష్ట్రాల్లో మహారాష్ట్ర, యూపీ, కర్ణాటక, తమిళనాడులు జూలై నెలలో జీఎస్టీని అత్యధికంగా వసూలు చేశాయి.

## బార్ అసోసియేషన్ సభ్యులకు హెల్త్ కార్డుల పంపిణీ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహా మండలి సభ్యులు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి.రాజ్ కుమార్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు తోట ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు ఆడెపు వినోద్, కటుకం రాజేంద్ర ప్రసాద్, కొంపెల్లి సురేష్, కస్తూరి రమేష్, జూనియర్ న్యాయవాదులు చింతకింది ప్రేమ్ కుమార్, సయ్యద్ అనాస్, సూర్య నారాయణ ప్రసాద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం పై నుండి పడి ఒకరికి తీవ్ర గాయాలు




తెలంగాణ కెరటం ఆగస్టు 02 బెజ్జూరు మండలంలోని సోమినీ గ్రామంలో గురువారం విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మత్తులు చేస్తున్న నికాడి రమేష్ కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కి సమాచారం అందించడంతో అంబులెన్స్ సోమిని గ్రామానికి వస్తున్న క్రమంలో బురదలో ఇరుక్కుపోయింది. గ్రామ యువకుడు జీవన్ ఆటోలో బెజ్జూర్ ఆసుపత్రికి తీసుకు వచ్చాడు. మెరుగైన వైద్యం కోసం కాగజ్ నగర్ నుండి కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. లైన్ ఇన్స్పెక్టర్ అశోక్, యూనియన్ ఆధ్వ ర్యంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# బొమ్మందేవ్ పల్లె గ్రామంలో ఘనంగా కట్టమైసమ్మ పండుగ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02: కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల్ బొమ్మందేవ్ పల్లె గ్రామంలో గ్రామస్తులందరు కలిసి కట్ట మైసమ్మ పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పంటలు వేసిన తర్వాత కట్ట మైసమ్మ పండుగ జరుపుకుంటామని గ్రామస్తులు తెలిపారు కోరిన కోరికలు తీర్చే దేవతగా ప్రసిద్ధిగాంచిన కట్ట మైసమ్మ పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రజలను ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ప్రతి ఒక్కరూ కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకోవడం జరిగింది ఆమె చల్లని దయతో ఆయురారోగ్యాలతో ఉన్నామని ప్రజలు పేర్కొన్నారు ప్రతి ఒక్కరు కట్ట మైసమ్మ పండుగ జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అభినందన సభలో పాల్గొన్న జూకల్ నియోజకవర్గ ఉపాధ్యాయులు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 2: రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందన సభకు జూకల్ నియోజకవర్గం లోని ఉపాధ్యాయులు అభినందన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిట్లం మండల పిఆర్టియు టిఎస్ శాఖ అధ్యక్షులు సి నారాయణ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఉపాధ్యాయులకు పదోన్నతులు మరియు బదిలీలు కాలేదని ఆయన అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకజరుతో న్యాయ పర మైన చిక్కులను అధిగమించి భారీ సంఖ్యలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు మరియు బదిలీలు చేపట్టారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపాధ్యాయుల తరపున పీఆర్టీయూ టీఎస్ పిట్లం శాఖ అధ్యక్షులు సి నారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ కు వెళ్తున్న జుక్కల్ నియోజకవర్గం లోని ఉపాధ్యాయులకు పిట్లం పి ఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు.

# ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన సురభి నవీన్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,02 : ఆర్యవైశ్య సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయిన మైలరపు లింబాద్రిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ శుక్రవారం మేట్పల్లి పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికేల నవీన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరూపాక రమేష్, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు సుంకేటి విజయ్, జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్ రెడ్డి, మేట్పల్లి పట్టణ బిజెవైయం కార్యదర్శి పులిమామిడి తిరుమల్, ఆత్మకూర్ గ్రామ బూత్ అధ్యక్షులు మెడిచెల్మెల రవి, మర్రి నందకిషోర్, గొపు ప్రశాంత్, బీజేపీ, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పట్ట పగలు చుక్కలు చూపిస్తున్న గజదొంగ



తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ (ఆగస్టు2) వెంకటేశ్వర కాలనీ పార్కు దగ్గర పట్టపగలు బైక్ చోరీ చేశాడు, ఇతడు ఇంకో వ్యక్తిని జత చేసుకొని ముందుగా ఎవరైనా ఉన్నారా లేరా అని రెక్కి నిర్వహించి, చుట్టుపక్కల కాసేపు కూర్చుంటాడు అందర్నీ గమనించి అతను తెచ్చిన టూల్ కిట్స్ తో తాళం విరగొడతాడు ఇలా షాద్నగర్ టౌన్ లో మూడు బైక్ లు చోరీ చేశాడు.

# గోల్డ్ అప్రైజర్ల కుటుంబాలు వీధిన పడనున్నాయి.



తెలంగాణ కెరటం 02 ఆగస్టు కామారెడ్డి ప్రతినిధిసెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తీసుకున్న నిర్ణయంతో గోల్డ్ అప్రైజర్ల కుటుంబాలు వీధిన పడనున్నాయి వివరాలు ఇలా ఉన్నాయి గత కొన్ని సంవత్సరాలుగా గోల్డ్ అప్రైజర్లుగా పనిచేస్తున్న కొందరు స్వర్ణకారులను అకస్మాత్తుగా తీసివేయుటకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక కార్పొరేట్ సంస్థ అయిన పి. ఓ.బి.ఓస్ గోల్డ్, వారి గోల్డ్ అప్రైజర్లను వినియోగించుటకు ఒప్పందం కుదుర్చుకుంది. కావున గత పది 20 సంవత్సరాల నుండి ఇంకా ఎక్కువ సంవత్సరాల నుండి పనిచేస్తున్న అప్రైజర్లు వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. అసలే కార్పొరేట్ జ్యువెలరీ షాపుల దాటికి చతికిలబడ్డ స్వర్ణకారులు వారి కుటుంబాలు ఈ అప్రైజర్ వృత్తి వల్ల పొట్ట బట్టకు బతుకుతున్నారు. కాగా ఇలాంటి కంపెనీలు వచ్చి వారి జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరికి వచ్చేది కమిషన్ మాత్రమే అది కూడా కస్టమర్ దగ్గర నుండి వసూలు చేసి ఇస్తారు అయినా ఇన్ని సంవత్సరాలుగా విశ్వాసంగా పనిచేస్తున్న వారిని అకస్మాత్తుగా తీసివేయ్యడం అన్నయ్యాయం. ఇటీవలే విజయనగరం జిల్లాలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో అప్రైజర్ గా పని చేస్తున్న కడియం లక్ష్మణ్ రావు విధుల నుండి తొలగించడం వల్ల దిగులుతో ఆకస్మిక మరణం పొందారు. కావున సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం త్వరగా స్పందించి ఇలాంటి సంఘటనలు ఇంకా చోటు చేసుకోకుండా ఉండడానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలో తరించిన వారి అప్రైజర్లను ఆదుకునే విధంగా మంచి నిర్ణయం తీసుకోగలరని, ఇంత వరకు పనిచేస్తున్న అప్రైజర్లను వారి విధులను అలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాము మా కుటుంబలను ఆదుకోవాలి తెలంగాణ అప్రైజర్స్ అసోసియేషన్.

# గ్రామపంచాయతీ సర్పంచ్లను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2:మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్ లను చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచులు మాట్లాడుతూ 2019–2024 సంబంధించిన సర్పంచులము గత ఐదు సంవత్సరాలుగా గ్రామాలలో చేసినటువంటి అభివృద్ధి పనులకు తమకు బిల్లులు చెల్లించలేదని అన్నారు. నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న గ్రామాల్లో పని చేసిన దానికి పెండింగ్ లో ఉన్న బిల్లులు ఇంతవరకు అసలుఇవ్వలేదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడుతూ ముందుకు సాగుతున్న తమకు అప్పులు కుప్పలు చేసి తాము గ్రామాలు అభివృద్ధి పరుచుకొని ముందుకు వెళ్తున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సర్పంచులు 12,769 మంది ఉన్నారని మా ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ కు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో సర్పంచులు చేసినటువంటి పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలు బయలుదేరుతున్న తమను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని వారు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచులు ఉమామహేష్,స్వామి, సుభాష్, నర్సాగౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్త హత్యకు కుట్ర, హత్య

- ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించిన సీఐ అల్లం రాంబాబు
- విచారణ లో నేరం అంగీకరించిన నేరస్తులు




తెలంగాణ కెరటం, ఆగస్టు 02 దహెగాం : మండల కేంద్రానికి చెందిన బండ మల్లేష్( 33), ఎల్లూర్ గ్రామానికి చెందిన చెనవేణి బాపు, భీమక్క ల కూతురు మంజుల అలియాస్ సుజాత (30)కి 13 సంవత్సరాలక్రితం పెళ్లయింది. 6 సంవత్సరాల క్రితం సుజాత అదే గ్రామానికి చెందిన గుర్ల రాజు( 23 )తో అక్రమ సంబంధం ఏర్పరుచు కుంది. గత సంవత్సరం క్రితం మల్లేష్ కు విషయం తెలియడంతో గొడవపడి కొంత కాలం పాటు దూరంగా ఉన్నారు. 4 నెలల క్రితం సుజాత తల్లిదండ్రులు మధ్యవర్తి ద్వారా మల్లేష్ తో మాట్లాడి ఇద్దరిని ఒక్కటి చేశారు. అయినా సుజాత తీరులో మార్పు రాకపోవడంతో తరుచు గొడవలు జరిగేవి. ఈ క్రమంలో సుజాత, ప్రియుడు రాజుతో కలిసి మల్లేష్ అడ్డు తొలగించుకోవాలనుకున్నారు. ఈ నెల 25 న సుజాత రాజు ప్రోత్సాహంతో మల్లేష్ గొంతును పిసికింది. దీంతో మల్లేష్ అన్న, సోదరి కరీంనగర్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ వైద్యం అందించి ఇంటికి తీసుకొని వచ్చారు .28న ఆరోగ్య పరిస్థితి విషమించడం తో మంచిర్యాల హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు.

# గుంటూరులో ప్రబలిన విష జ్వరాలు

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో విష జ్వరాలు వేగంగా విజృంభిస్తున్నాయి. తుమ్మపూడి గ్రామంలో తీవ్రం జ్వరం, కీళ్ల నొప్పులతో వందలాది బాధితులు అస్వస్థతకు గురయ్యారు. ఈ మేరకు అధికారులు తుమ్మపూడిలోనే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బాధితులకు చికిత్స అందజేస్తున్నారు.



# ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది.

-వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2 :మెదక్ జిల్లా రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామం మండల్ రామయంపేట్ లో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అయిన సందర్భంలో అంబేద్కర్ కు పూలమాలలు వేయడం జరిగింది. ఎస్సీ ఎస్టీలకు ఎంతో సంతోషకరమైనది శుభవార్త ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండారి కిషన్, కొమ్మ గళ్ళ కృష్ణ, బండారి సందీప్, ప్రభుదాస్, స్వామి , వినోద్, రాజు, రవి, సిద్ధరాములు, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.

# బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఏర్పుల మహేష్.



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి/ కొమురవెల్లి ఆగస్టు 02:వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారిందని బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సిఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చని,తెల్ల రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోడానికి అర్హులన్నారు. అందులో భాగంగా కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన జంపాల మహేష్ కు ప్రభుత్వం నుంచి మంజురైనా రూ. 17,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ..సహకారం అందించిన ప్రభుత్వనికి, మాజీ మంత్రి హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు పుట్ట కనకరాజు, వంశీధర్ రెడ్డి, జంపాల చందు, తదితరులు ఉన్నారు.

# ఏస్సి సెల్ నాయకులతో కలిసి సంబరాల్లో పాల్గొన్న డీసీసీ కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట్ 2 సుప్రీం కోర్టు ఇచ్చిన్న తీర్పు ను స్వాగతిస్తూ చట్ట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిసేర్వేషన్ ఆమోదుకు మద్దతు పలకడం తో నారాయణఖేడ్ ఎస్సి సెల్ నాయకులతో కలిసి డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆనతరం డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కు మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి గారికి మా నియోజకవర్గ మరియు జిల్లా ఎస్సి నాయకులు మరియు ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నని అన్నారు. ఈ వర్గీకరణ ద్వారా ఎస్సి సోదరి సోదరాలకు ఎంతో లాభం చేకూరుతుందని,వర్గీకరణ విషయం తెలియగానే చాలా సంతోషం కలిగిందని అన్నారు.
ఈ శుభసందర్భంలో ఎస్సి సోదరి సోధరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లో జైరాజ్, కృష్ణ, అమృత్, శ్రీకాంత్, శ్రీకాంత్ , మరిడీ సాయిలు, బీబీపెట్ సాయిలు ,స్వామిదస్, అర్జున్ రమేష్ చౌహన్, పరుశురాం, గుండెరావు,సిద్ద రెడ్డి ,సచిన్ పాటిల్, జుల్య నాయక్, సంజు రావు, ఆకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టీఎంఎస్ నూతన కమిటీ ఎన్నిక



ఆగస్టు 02:మండల గణిత ఉపాధ్యాయుల సమావేశాన్ని జడ్పీహెచ్ఎస్ ఆకునూరు గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం. ఐలయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేర్యాల నోడల్ అధికారి యంయన్ఓ ఆర్.కిష్టయ్య, మద్దూరు నోడల్ అధికారి వరదరాజు,రాకేశ్ రెడ్డి,లింగచారి మరియు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ మేరకు టీఎంఎఫ్ నూతన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా ఆకుల మేఘమాల, గౌరవ అధ్యక్షులుగా యం. ఐలయ్య, కార్యదర్శిగా యం.చంద్రశేఖర్ శర్మ,కోశాధికారిగా ఎల్.బ్రహ్మారెడ్డి లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. తమ ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులలో గణిత సామర్థ్యాల సాధనకు వినూత్న కార్యక్రమాలకు టిఎంఎఫ్ కృషి చేయాలని ఎన్నికైన ఉపాధ్యాయులను కోరారు. అలాగే నూతనంగా పదోన్నతి పొందిన గణిత ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు..

# ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం.

-పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం, పచ్చదనం.
-ప్రతి గ్రామం,మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల ఏర్పాటు.
-ఇక పై ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం రోజుగా నిర్వహణ.
-వన మహోత్సవం క్రింద మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలి.
-స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 2: ఆగస్టు 5 నుంచి 9 వరకు గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీ ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని , మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని, గ్రామ స్థాయి బృందంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి ఆశా వర్కర్, గ్రామ సంఘంలోని 3 ఆఫీస్ బేరర్స్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది , వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్/కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి, రిసోర్స్ పర్సన్స్ అధ్యక్షులు ఉంటారని సీఎస్ తెలిపారు.
గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ,డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తు లో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం - పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని సీఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని మాట్లాడారు .అన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ లో ఘనంగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు





తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 2 :నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గిర్మాజి గోపి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బద్దం రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, మండల ఎస్టీ. సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సుంకేట్ సాయిరాం, తెడ్డు గురువయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా జిల్లా పై దృష్టిసారించి, జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు, ప్రభుత్వ పథకాలను అందించి, జిల్లా రైతాంగానికి ఎంతో కృషి చేసిన ఘనత బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డిదేఅని మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ముఖ్యంగా బాల్కొండ నియోజకవర్గంలోని రైతాంగం అభివృద్ధికి దృష్టి సారించి చౌట్ పల్లి హనుమంత్ రెడ్డి ఎత్తిపోతల పథకం, ప్రాజెక్టుల పథకాలను, వరద కాలువపై అన్ని గ్రామాల రైతాంగానికి వరద కాలువ పై తూములు ఏర్పాటు చేసి గ్రామాల చెరువులను నీటితో నింపి, వరద కాలువ వెంబడి గల గ్రామాల రైతాంగానికి సాగునీరు అందించిన కాంగ్రెస్ నేత బోధ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధిని, ఆయన సేవను మరువలేనివని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మళ్లీ ఉన్నత స్థాయిలో పదవులు చేపట్టి, జిల్లావ్యాప్తంగా, బాల్కొండ నియోజకవర్గ ప్రజల, రైతాంగ, మహిళల అభివృద్ధికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముందుగా మోర్తాడ్ లోని ప్రజా నిలయం భవనంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, భారీ కేకును కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు పంచిపెట్టుకొని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా టపాసులు పేల్చి, బాణసంచాలు కాల్చి, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు సంబరాల మధ్య ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఆస్పత్రులలో పాఠశాలల్లో, మండల కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ జన్మ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో బద్దం మహిపాల్, గంగ నరసయ్య, పాలెం ప్రవీణ్, బ్రహ్మయ్య, మునీర్, జగరంపల్లి సాయన్న, గంగన్న, తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ, హాజరుద్దీన్, మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ప్రభుదాస్, పద్మశాలి కాంగ్రెస్ నాయకులు భూపతి, కిషన్, తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు, ఎం.డి. నసీర్, ఎం.డి జావిద్, ఆటో యూనియన్ అధ్యక్షులు హర్షద్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# గుంటూరులో ప్రబలిన విష జ్వరాలు

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో విష జ్వరాలు వేగంగా విజృంభిస్తున్నాయి. తుమ్మపూడి గ్రామంలో తీవ్రం జ్వరం, కీళ్ల నొప్పులతో వందలాది బాధితులు అస్వస్థతకు గురయ్యారు. ఈ మేరకు అధికారులు తుమ్మపూడిలోనే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బాధితులకు చికిత్స అందజేస్తున్నారు.